జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 255 | హైదరాబాద్, నవంబరు 25 శనివారం 2023 | 8 పేజీలు | వెల: 5.00

## జర్నలిస్టులకు అండగా..
# ఆల్ తెలుగు ప్రజాపార్టీ
### డాక్టర్ కటికల శివభాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం మే లక్ష్యంగా ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజాపార్టీ, ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియాను బలోపేతం చేయటానికి పలు సంస్కరణలు తీసుకుని వస్తుంది. మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు . శుక్రవారం ప్రజాపాలన తో మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాల కు ప్రభుత్వ ప్రకటనలను జారీ చేసే విషయంలో ఎటువంటి పక్షపాత ధోరణి అవలంబించమని తెలిపారు. పాత్రికేయులకు అక్రిడీటేషన్ విషయంలో ప్రస్తుత ప్రభుత్వాలు అవలంబిస్తున్న పద్ధతికి స్వస్తి పలికి అర్హులైన ప్రతి పాత్రికేయునికి న్యాయం చేస్తామన్నారు . సోషల్ మీడియాలో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డ్స్ ఇస్తామన్నారు. అక్రిడేషన్ కార్డ్ కలిగి ఉన్న ప్రతి జర్నలిస్టు కు ఇండ్ల స్థలాలు ఇస్తామని, హెల్త్ కార్డ్స్ ఇచ్చి , యాక్సిడెంట్ బీమా కల్పిస్తామన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ , మైనారిటీ , అభ్యుదయ వాదులు ఏర్పాటు చేసే సోషల్ మీడియా కు కూడా ప్రభుత్వ ప్రకటనలు ఇస్తామన్నారు. పెన్నుకి స్వేచ్ఛ కల్పిస్తామని, మీడియాకు పూర్వ వైభవం తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిది గా ఉన్న ఈ మేధావి వర్గం అల్ తెలుగు ప్రజా పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, పార్టీ లక్షణాలను వివరించాలని కోరారు.

## గోదావరి ఒడ్డున ఉన్న ప్రాంతాలకు..
# కాంగ్రెస్ నీళ్లు ఇవ్వలేకపోయింది
### ఎమ్మెల్యేలను కొని తెరాసను చీల్చాలని కాంగ్రెస్ చూసింది
### ప్రజా ఆశిర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్




**కామెర వెంకటస్వామి బ్యూరో మంచిర్యాల**

కాంగ్రెస్ హయాంలో ఆకలిచావులు, రైతుల ఆత్మహత్యలు ఉండేవని, గోదావరి ఒడ్డున ఉన్న ప్రాంతాలకూ కాంగ్రెస్ నీళ్ల ఇవ్వలేకపోయిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశిర్వాద సభలలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 1969లో 400 మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపించిందని విమర్శించారు, ఎమ్మెల్యేలను కొని తెరాసను చీల్చాలని కాంగ్రెస్ చూసిందని, తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అన్నట్లు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాను మీ అందరి పోరాటం సాకారమైన తెలంగాణ రాష్ట్రం వచ్చిందని అన్నారు. ఐదేళ్ల భవిష్యత్తు బాగుండాలంటే ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలంగాణ మంత్రి కేసీఆర్ అన్నారు. అభ్యర్థుల గుణగణాలు, పార్టీల చరిత్రను ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రజల చేతుల్లో ఉన్న ఏకైక వజ్రాయుధం ఓటు అని తెలిపారు.హొపింఛను ?2వేలకు పెంచాం. మళ్లీ భారాస ప్రభుత్వం రాగానే పింఛను ?5వేలకు పెంచుతాం. 3కోట్ల మందికి కంటి పరీక్షలు చేసి 80లక్షల మందికి కళ్లద్దాలు ఇచ్చాం. నీటిపన్నును రద్దు చేశాం.. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రజల కట్టే పన్నులు రైతుబంధు ఇచ్చి దుబారా చేస్తున్నాం అని కాంగ్రెస్ అంటోంది. రైతుబంధు దుబారానా? అని ప్రశ్నించారు. మళ్లీ భారాస ప్రభుత్వం రాగానే రైతుబంధు ?16వేలకు పెంచుతాం. రైతులకు 3గంటల కరెంట్ చాలు అని రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన అన్నారు. రైతులకు 3గంటల కరెంట్ సరిపోతుందా? ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తాం అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తాయి? ధరణి వల్ల అర్ధగంటలోపు రిజిస్ట్రేషన్లు పూర్తి అవుతున్నాయి. తెలంగాణ సాధన కోసం పుట్టిన పార్టీ భారాస" అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**అప్పులు కట్టలేక 49 శాతం సింగరేణి వాటాను కేంద్రానికి అప్పజెప్పారు**

హొఅభివృద్ధి చెందిన దేశాల్లో ఎన్నికల సభలు జరగవని.. టీవీల్లో నాయకుల చర్చలు విని ప్రజలు నిర్ణయానికి వస్తారని సీఎం కేసీఆర్ అన్నారు. భారతదేశంలో కూడా అలాంటి విధానం రావాలని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. "నవంబర్ 30న పోలింగ్.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు. అంతటితో మా పని అయిపోయింది.

(మిగతా 3లో..)

# కాంగ్రెస్ గెలిస్తేనే తెలంగాణలో అభివృద్ధి

**యువత పోరాట త్యాగం వృథా**
**పదేళ్లల్లో నిరుద్యోగం పెరిగింది**
**ఉద్యోగాలు లేవు, ఉపాధి లేదు**
**2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం**
**రైతులకు రుణ మాఫీ చేస్తాం**
**ఇక్కడ భూ మాఫియాను అడ్డుకుంటాం**
**మండలానికి ఒక అంతర్జాతీయ స్కూలు పెడతాం**
**కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ**

తొర్రూరు: తెలంగాణాలో యువత కష్టాల్ని, త్యాగాల్ని బీఆర్ఎస్ ప్రభుత్వం వృథా చేసిందని, నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, రైతుల కష్టాలు కడతేరలేదని, మహిళలకు రక్షణ లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంపై వాగ్బాణాలు సంధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గడచిన పదేళ్లల్లో తెలంగాణ యువ శక్తి నిర్వీర్యమైపోతోందన్నారు. ఉపాధి లేదు. ఉద్యోగాలు లేవు. (మిగతా 3లో..)





# కెసిఆర్ ను జైలుకు పంపడం ముస్లింలకు రిజర్వేషన్‌లు రద్దు చేయడం ఖాయం: అమిత్ షా



ఆర్మూర్ : తెలంగాణాలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి జైలుకు పంపిస్తామని చెప్పారు కేంద్ర మంత్రి అమిత్ షా..అలాగే తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం కల్పించిన ముస్లింల రిజర్వేషన్ కోటాను రద్దు చేస్తామన్నారు..నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో అమిత్ షా మాట్లాడుతూ, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ హామీ ఇచ్చారు. పేరుకే కెసిఆర్ పాలన అని నిజానికి స్టీరింగ్ మజ్లీస్ చేతిలో ఉందని ఆరోపించారు..దనిక రాష్ట్రంగా ఉన్నతెలంగాణలను పదేళ్లలో విధ్వంసం చేశారని చెప్పారు. వ్యవసాయ భూముల నుంచి ప్రభుత్వా ఆస్తుల వరకూ బీఆర్ఎస్ నేతలు వదలడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ పై కేంద్రం పన్ను తగ్గిస్తే కేసీఆర్ సర్కారు మాత్రం పట్టించుకోలేదన్నారు. బీసీ అభ్యర్థిని సీఎం చేస్తామన్న ఏకైక పార్టీ బీజేపీనే అని చెప్పారు. కేసీఆర్ సర్కార్ హయాంలో అవినీతి రాజ్యమేలిందని ఆరోపించారు. తెలంగాణలో ఈసారి తాము అధ్కిరంలోకి రావడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు..

## నేటి నుండి అమల్లోకి రానున్న ఇజ్రాయిల్ -హమాస్ ఒప్పందం



గాజా స్ట్రిప్ : ఇజ్రాయిల్ -హమాస్ మధ్య యుద్ధంలో నాలుగు రోజుల ఒప్పదం శుక్రవారం ఉదయం నుండి అమల్లోకి రానున్నట్లు ఖతార్ తెలిపింది. బందీల మార్పిడి ఈ రోజు తర్వాత జరగవచ్చని పేర్కొంది. సుమారు ఏడు వారాల తీవ్రమైన దాడి తర్వాత నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణకు ఇజ్రాయిల్- హమాస్ మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు కాల్పుల విరమణ అమల్లోకి రానుందని, సాయంత్రం 7.30 గంటల సమయానికి హమాస్ బందీలను విడుదల చేయవచ్చని ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.మొదటి బ్యాచ్‌లో బందీల నుండి ఒకే కుటుంబానికి చెందిన 13 మంది మహిళలు, చిన్నారుల ఉండవచ్చని, నాలుగు రోజుల తర్వాత ఈ సంఖ్య 50కి చేరవచ్చని ఖతార్, అమెరికా పేర్కొన్నాయి. విడుదల చేయనున్న బందీల మొదటి జాబితా వచ్చిన తర్వాత బందీల కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతామని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనియన్లను కూడా విడుదల కానున్నట్లు ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మజేద్ అల్ అన్సారీ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ గెలుస్తుందనే భయంతోనే ఈడీ, ఐటి దాడులు: రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : కాంగ్రెస్‌కు గెలుపు అవకాశాలు పెరుగుతున్న కొద్ది ఈడీ, ఐటీ దాడులు పెరుగుతున్నాయని అమిత్ షా కేసీఆర్ కలిసి ప్రణాళిక రచిస్తే పియూష్ గోయల్, కేటీఆర్ కలిసి అమలు చేస్తున్నారని ఆరోపించారు టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి..బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ, ఈడీ దాడులు చేయిస్తున్నాయని కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ కలిసి రాజ్యాంగ బద్ధ వ్యవస్థలను సైతం రాజకీయ క్రీడలో పావులుగా మార్చి వేశారని ధ్వజమెత్తారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు బహిరంగ లేఖ విడుదల చేశారు.. ఈ రెండు పార్టీలలో చేరిన వాళ్లు పవిత్రులు, ఇతర పార్టీల వారు ద్రోహులా? అని ప్రశ్నించారు.దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షమే ఉండకూడదని. ప్రజల తరపున ప్రశ్నించే గొంతులు మిగలకూడదనేది బీజేపీ, బీఆర్ఎస్ మధ్య కుదిరిన కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ అని ఆరోపించారు. వీళ్లు తమ కుట్రలు, కక్షలతో చివరకు ఈ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబాన్ని సైతం వేధిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గడిచిన నెల రోజులుగా కేవలం కాంగ్రెస్ నాయకులే టార్గెట్‌గా ఈడీ, ఐటీ దాడులు (మిగతా 3లో..)

స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS
SNEHA CLUB
డిసెంబర్ 6న
బాబా సాహెబ్ అంబేడ్కర్
వర్ధంతి జ్ఞాపకార్థం
మీ డిపాజిట్ పై 13% వడ్డీ
ఇవ్వబడును.
ఈ సువర్ణావకాశం
డిసెంబర్ 31 వరకు
డిపాజిట్ చేసిన వారికి మాత్రమే
ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604
ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్ , విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డికపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

# టీటీడీపీ ఛీఫ్ ఎవరు...?

హైదరాబాద్, నవంబర్ 24,:తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరిపోయారు. ఇప్పుడు తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు లేరు. తదుపరి ఎవరికి చాన్సిస్తారన్నదానిపై టీడీపీలో చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నందున కొత్త అధ్యక్షుడి నియామకంపై చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. తెలంగాణ ఎన్నికలు పూర్తయిన తర్వాత రాజకీయాల్ని బట్టి తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకునే అవకాశం ఉంది. అయితే పార్టీ అధ్యక్ష పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న ఆశావహులు చాలా మంది ఉన్నారు .తెలంగాణ టీడీపీ నుంచి చాలా మంది నేతలు వెళ్లిపోయారు. సీనియర్లు అందరూ ఎవరి దారి వారు చూసుకున్నారు. కానీ పార్టీని అంటి పెట్టుకుని ఇంకా చాలా మంది నేతలు ఉన్నాయి. వారిలో అరవింద్ కుమార్ గౌడ్ కీలకంగా ఉంటున్నారు. ఈ సారి ఆయన తనకు పార్టీ అధ్యక్ష పదవి ఇస్తారని ఆశిస్తున్నారు. గతంలో వివిధ సమీకరణాలతో అరవింద్ కుమార్ గౌడ్ కు అవకాశాలు లభించలేదు. టీడీపీ మాజీ నేత దేవేందర్ గౌడ్ కు దగ్గర బంధువు అయిన అరవింద్ కుమార్ గౌడ్.. పార్టీలో తనకు అవకాశాలు వచ్చినా రాకపోయినా పార్టీ కోసం కష్టపడుతున్నారు. అలాగే నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోష్న లాంటి నేతుల కూడా కష్టపడుతున్నారు. ఇటీవల కాట్రగడ్డ ప్రసూన కూడా యాక్టివ్ గా మారారు. వీరందరితోపాటు మరికొంత మంది నేతల పేర్లను చంద్రబాబు పరిశీలించే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. కానీ టీడీపీ మద్దతు కోసం అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ .. టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తమకే దక్కుతాయని ఆ పార్టీ జెండాలను పట్టుకుని మరీ పలు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు టీడీపీ జెండాలతో ప్రచారం చేసుకుంటున్నారు. ఆ పార్టీ నేతలు తమ నియోజకవర్గాల్లో ఉంటే.. వారిని తమ ప్రచారంలో తిప్పుకుంటున్నారు. వీటన్నింటినీ చూస్తే తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉంటుందని ఆ పార్టీ నేతలు అంచనాకు వస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఆయనకు తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో వచ్చిన మద్దతు కూడా టీడీపీ బలానికి సూచికగా బావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ సానుభూతిపరులు ఫలానా పార్టీకి లేదా కూటమికి మద్దతుగా ఓటు వేయాలని చంద్రబాబు పిలుపునిచ్చే అవకాశం లేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వారు ఏ పార్టీకి అయినా ఓటు వేసుకోవచ్చని.. మద్దతు ఇవ్వవొచ్చన్న సంకేతాలు మాత్రం పంపారు. ఇతర పార్టీలు తమకు టీడీపీ మద్దతు ఉందని ప్రకటించుకుంటున్నా.. ఆయా పార్టీల ర్యాలీల్లో పాల్గొంటున్నా వద్దని చెప్పడం లేదు. దీంతో ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయవచ్చని చెప్పినట్లయిందని అంటున్నారు. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి ఎంపిక తర్వాత .. తదుపరి అనలాజకీయాన్ని ప్రారంభించే అవకాశం ఉంది.

## నేడు ప్రియాంక గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయండి.



మధిర నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సీఎల్పీ బట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోకాంగ్రెస్ విజయభేరి సభకు వేలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తరలి రావాలి.బట్టి విక్రమార్కను ఆశీర్వదించడానికి, దీవించడానికి పెద్ద ఎత్తున ప్రజలు ప్రియాంక గాంధీ సభకు హాజరుకావాలని విజ్ఞప్తి.నేడు మధ్యాహ్నం మూడు గంటలకు పివిఆర్ కళ్యాణమండపం ఎదురుగా కాంగ్రెస్ భారీ బహిరంగ సభ.ప్రియాంక గాంధీ సభ విజయవంతం చేయాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఆమె తెలిపింది ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టండి : కార్పొరేటర్ బన్నాల



మేడిపల్లి, నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధికి పట్టం కట్టాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలలో బస్తీలల్లో నమూనా బ్యాలెట్ చూపుతూ 3వ సీరియల్ నంబర్ పై కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. డివిజన్లోని పలు మజీదుల వద్ద మైనార్టీ సోదరులకు నమూనా బ్యాలెట్ చూపుతూ సీరియల్ నెంబర్ 3 కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలిపించాలని కార్పొరేటర్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పలే రాజ్ కుమార్, ఇర్షాద్ ఖాన్ ఫారుక్,బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, బాలకృష్ణ,ఆజాద్,సురేష్ పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలి

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని తాండూరులోదుమ్ము, ధూళి కాలుష్యంతో అలమటించే వారిని అదే విధంగా ఫ్లోరైడ్ నీటితో బాధ, ఇబ్బందులు పడేవారని తాండూర్ ఈ సంవత్సరం పరిష్కరించాలని శాసనసభ్యులు రోహిత్ రెడ్డి అన్నారు. తాండూర్ పట్టణంలోని 10, 11,12 వార్డులలో ప్రజా ఆశీర్వాద సభలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రెండు సంవత్సరాల ప్రాంతం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని మోసమైన హామీలు ఇస్తూ మోసం చేయాలని చూస్తుందని చెప్పారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత భారత రాష్ట్ర పార్టీకేసీఆర్ దేనిని అన్నారు. కావున ప్రజలు ఆరు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు అనేక సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్వీణ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయండి

### పగడాల యాదయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### సీపీయం రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్



ఇబ్రహింపట్నం నవంబర్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి :నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీపీయం పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్య గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈరోజు ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి, ఏన్గల్ గూడలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించటం జరిగింది.ఈసందర్భంగా సీపీయం పార్టీ రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు మూడు ప్రజలను దోచుకుతినే విధానాలనే అవలంబిస్తాయని, ప్రజలు ఆ పార్టీల యొక్క మాయమాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. పథకాల ఆశలు చూపి ప్రజలను నట్టేటా ముచ్చుతాయన్నారు. సీపీయం పార్టీ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని, పదవి ఉన్నా లేకపోయినా నిస్వార్థంగా సేవ చేస్తుందన్నారు. కాబట్టి ప్రజల కోసం పోరాడే సీపీయం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, పగడాల యాదయ్య ని అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీయం జిల్లా నాయకులు రుద్రకుమార్, మండల నాయకులు పి.జగన్, సీహెచ్ నర్సింహ, అమనగంటి నర్సింహ, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సార్ల బాలయ్య , నాయకులు గూడెం నర్సింహ, వర్కాల శివ,కట్టెల నర్సింహ, దోర్నాల రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ కార్యకర్తలు



ఇబ్రహింపట్నం నవంబర్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి :పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీలోని కలానగర్, పసుమాముల, కుంట్లూర్ రాజీవ్ గృహకల్ప లో రోడ్ షో నిర్వహించిన సందర్భంలో బోనాలతో డోలు సప్పులతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, మహిళ కిట్టు బీసీ బంధు, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రవేశపెట్టి దళితులను, బడుగు బలహీన వర్గాలను, ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎంకెఆర్ ఫౌండేషన్ ద్వారా యువతకు చేతన అందించామని నిరుద్యోగ సమస్య కొంతవరకు తీర్చమని వారి కుటుంబాలు వారి కుటుంబాలు ఆనందంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 తీసుకుంటున్న పెన్షన్ను, నేడు తెలంగాణ ప్రభుత్వంలో 2016కు పెంచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని ఆయన అన్నారు. గ్రామాలలో పెద్ద పెద్ద రోడ్లు ఎక్కడ చూసినా అద్దంలా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మహిళలకు 400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దండెం రామిరెడ్డి పెద్ద ఎత్తున పార్టీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే ముస్లింల అభివృద్ధి:అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): కాంగ్రెస్‌తోనే ముస్లింల అభివృద్ధి సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏం పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ప్రధాన రహదారిలో ఉన్న పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ముస్లిం సోదరులను కోరారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల్లో ప్రకటించి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఎందుకు ఆ హామీని అమలు చేయడం లేదని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో, రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు, ఫలాలు కాంగ్రెస్ అందించిందన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించామని షాదిఖానాలు, మసీదుల అభివృద్ధి, ఈద్గా నిర్మాణం, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముస్లిం మైనార్టీలకు సరైన ప్రాధాన్యత అందించిన ఘనత కాంగ్రెస్ దేనని స్పష్టం చేశారు.

## పాలడుగు భాస్కరరావు గెలుపు కొరకు సిపిఎం ఇంటింటి ఎన్నికల ప్రచారం



మధిర రూరల్ నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ లిచేస్తున్న కామ్రేడ్ పాలడుగు భాస్కర్లి విజయాన్ని కాంక్షిస్తూ మధిర పట్టణం 18వా వార్డు లోడక్ బజార్ లో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. కార్మికుల ,కర్షకుల, వ్యవసాయ కూలీల, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న కామ్రేడ్ పాలడుగు భాస్కర్లి ఎన్నికల గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని గడపగడపకు తిరుగుతూ ఓటర్లను లిఅభ్యర్థించారు. ఈ ప్రచారాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి మండల ఫణీంద్ర కుమారిలి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లిమద్దాల ప్రభాకర్లి శాఖ కార్యదర్శి లిషేక్ పాతిమా బేగంలి , అభిమానులు మై భున్, జై భున్, షమిన, ఖాసిం, రజీయ బేగం ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ పి.ప్రదీప్‌ను సన్మానించిన కేవి.రమేశ్

ఇబ్రహింపట్నం నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం లో పుట్టి పెరిగి నేడు రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసరుగా విధులు నిర్వహిస్తున్న నా మిత్రుడు . పి .ప్రదీప్



కుమార్ ప్రపంచ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి యావత్ భారతావని గర్వదగించే విధంగా గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. తిరిగి మన దేశానికి తిరిగివచ్చారు. ఈ సందర్భంగా వారిని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వారిని కలిసి, పుషగుచ్ఛం శాలువా తో సన్మానించి, అభినందనలు తెలిపిన ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ కేవి. రమేష్ రాజు.ఈ నెల 18 న కిర్గిజ్స్తాన్ దేశం లోని బిష్కెక్ నగరం లో జరిగిన ప్రపంచ స్థాయి పవర్ లిఫ్టింగ్ (ఓపెన్ వరల్డ్ కప్ - 2023) పోటీలలో 82.5 వెయిట్ క్యాటగిరీ లో మొత్తం 422.5 కిలోల బరువును ఎత్తి ప్రథమ స్తానం తో పాటు బంగారు పథకం కైవసం చేసుకున్నారు.


## ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్

ఇబ్రహింపట్నం నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ఇటీకాల హైమావతి తో సహా 50 మంది శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి



మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో పేద మహిళలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వని.. రేషన్ కార్డులు ఇవ్వని.. పేద దళితులకు రైతు దళిత బంధువు ఇవ్వని.. బిఆర్ఎస్ పార్టీని చిత్త చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు..పట్నం ప్రజలంతా మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీల పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలియజేయడం జరిగింది.. తెలంగాణ కోసం పనిచేసిన ఉద్యమకారులను కూడా ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల దాసు..గుత్తా రాజశేఖర్ రెడ్డి.. కరుణాకర్.. లక్ష్మారెడ్డి.. ప్రదీప్ గౌడ్ ..తోపాటు సిపిఐ..కాంగ్రెస్ పార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 18 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి విజయానికై ముమ్మర ప్రచారం



మధిర నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో18 వ వార్డు లడక్ బజారులో 190వ బూతు లో వార్డు మెంబర్ అరిగే రజిని , వార్డు ఇంచార్జ్ అరిగే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు గెలుపుకై ముమ్మర ప్రచారం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి. లింగాల కమల్ రాజు గారిని అఖండ విజయంతో గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించినారు ఈ ప్రచారంలో బి ఆర్ ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు బాణాల శంకరాచారి. వెంకటరత్నం పాల్గొన్నారు

# కాంగ్రెస్ నీళ్లు ఇవ్వలేకపోయింది

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రజలు అనుకోవద్దు. అప్పటినుంచే అసలు ప్రక్రియ మొదలు అవుతుంది. ఎవరి చేతుల్లో ఉంటే రాష్ట్రం బాగుంటుందో ప్రజలు ఆలోచించాలి. అలా ఆలోచించి ఓటు వేస్తే మంచి చేసే ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. సింగరేణిని ముంచిందే కాంగ్రెస్. సింగరేణి 134 ఏళ్ల కింద పుట్టిన మన సొంత సంస్థ. మన సొంత ఆస్తి. కాంగ్రెస్ నేతలకు చేతకాక.. సమైక్య నేతల చేతుల్లో పెడితే వారు కేంద్రం నుంచి అప్పులు తీసుకొచ్చారు. తీసుకొచ్చిన అప్పులను కట్టలేక 49 శాతం సంస్థ వాటాను కేంద్రానికి అప్పజెప్పారు. అని కేసీఆర్ అన్నారు. ఇవాళ తెలంగాణ అనేక రంగాల్లో అగ్రస్థానంలో ఉంది. ఎన్నో అంశాల్లో దేశానికే దిక్సూచిగా ఉంది. ఇదే తరహాలో మంచి పాలన తెలంగాణలో కొనసాగాలంటే మరోసారి భారాస అధికారంలోకి రావాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ హయాంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి.. ఈ పదేళ్లలో భారాస చేసిన అభివృద్ధిని బేరీజు వేసుకొని ఓటు వేయండి” అని కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ గెలుస్తుందనే భయంతోనే ఈడీ, ఐటి దాడులు: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయని వీటి వెనుక ఉన్న అదృశ్య హస్తాలు ఎవరివో? ఈ సోదాల వెనుక ఎవరున్నారో తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్‌కు గెలుపు అవకాశాలు పెరుగుతున్న కొద్ది ఈడీ, ఐటీ దాడులు పెరుగుతున్నాయని అమిత్ షా కేసీఆర్ కలిసి ప్రణాళిక రచిస్తే పియూష్ గోయల్, కేటీఆర్ కలిసి అమలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడుతున్న దర్యాప్తు సంస్థలకు కేసీఆర్ చేసిన అవినీతి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థలు బీఆర్ఎస్, బీజేపీ నేతల ఇళ్లు, కార్యాలయాల వైపు కన్నెత్తి కూడా చూడవని, కేసీఆర్‌కు వందల కోట్ల విరాళాలు ఇచ్చిన వ్యక్తులు జోలికి వెళ్లడం లేదని, కాళేశ్వరం అవినీతి బట్టబయలైతే కేసీఆర్‌ను ప్రశ్నించడం లేదన్నారు. కానీ కాంగ్రెస్ నేతలైన పొంగులేటి, కేఎల్ఆర్, తుమ్మల, వివేక్ ఇళ్లు, కార్యాలయాలపై మాత్రం విరుచుకుపడుతున్నాయన్నారు. మీ పార్టీలో ఉన్నప్పుడు కనిపించని పన్ను ఎగవేతలు కాంగ్రెస్‌లో చేరగానే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల క్షుద్ర రాజకీయాలకు కాలం చెల్లిందని ఇక మీ పతనం మొదలైందని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మీ కవ్వింపు చర్యలు కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత కసి పెంచాయని కచ్చితంగా బీజేపీ, బీఆర్ఎస్ ఉమ్మడి కుట్రలను ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశారు.

# వరంగల్ లో బ్రదర్స్...

## గెలుపు కోసం ఒకరు.. గెలవాలని మరొకరు

వరంగల్, నవంబర్ 24, :వారిద్దరూ సొంత అన్న దమ్ములు. ఇద్దరూ ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నారు. వారే ఎర్రబెల్లి దయాకర్ రావు బ్రదర్స్. ప్రత్యక్ష ఎన్నికల్లో కొనసాగుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావు మాస్ లీడర్ గా విజయ ఢంకా మోగిస్తుంటే, ఆయన సోదరుడు ప్రదీప్ రావు పార్టీలు మారుతూ విజయాన్ని నమోదు చేసుకోలేకపోతున్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు సోదరులు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణలో తెలియని వారు ఉండరు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి దయాకర్ రావు డీలర్ గా తన జీవితాన్ని ప్రారంభించి.. తెలుగుదేశం పార్టీ స్థాపన తర్వాత అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. మాస్ లీడర్ గా ఇప్పటివరకు అపజయం లేకుండా ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం సాధించుకుంటూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వర్ధన్నపేట నియోజకవర్గం నుండి 1994లో ఎర్రబెల్లి దయాకర్ రావు పోటీ చేసి సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి ఎర్రబెల్లి వరదరాయేశ్వరరావు పై విజయం సాధించారు. 1999, 2004 ఎన్నికల్లో సైతం ఎర్రబెల్లి దయాకర్ రావు టిడిపి అభ్యర్థిగా విజయం సాధించి వర్ధన్నపేట నియోజకవర్గం నుండి హ్యాట్రిక్ కొట్టాడు. ఈ నియోజకవర్గం నుండి వరుసగా హ్యాట్రిక్ సాధించిన ఏకైక ఎమ్మెల్యే దయాకర్ రావు. 2009 నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీకి రిజర్వ్ కావడంతో దయాకర్ రావు జనరల్ స్థానమైన పాలకుర్తికి షిఫ్ట్ అయ్యారు. పాలకుర్తి నియోజకవర్గం లో సైతం 2009లో టిడిపి అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్ రావు విజయం సాధించారు. 2014 ఎన్నికలలో సైతం టీడీపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా టీఆర్ఎస్ లో చేరారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించారు. పాలకుర్తి నియోజకవర్గం లో సైతం వరుసగా మూడుసార్లు గెలిచి నాలుగోసారి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. 2008 ఉపఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు స్థానం నుండి ఎంపీగా ఎన్నికయ్యారు ఎర్రబెల్లి దయాకర్ రావు. 1994 నుండి 2023 వరకు ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం సాధిస్తూ ఓటమెరుగని నేతగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయాల్లో ఓటమిరుగని నేతగా కొనసాగుతుంటే.. ఆయన తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన తమ్ముడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రత్యక్ష రాజకీయాల్లో విజయం సాధించలేక పోతున్నారు. వ్యాపారంలో, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొనసాగిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు. ప్రదీప్ రావు ఒకే పార్టీలో నిలకడగా ఉండరు. 2008 చిరంజీవి స్థాపించిన ప్రజా రాజ్యం పార్టీలో చేరారు. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం తరఫున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి బసవరాజు చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి పరిస్థితుల్లో పీఆర్పీ లో కొనసాగలేక 2013లో తెలంగాణ నిర్మాణ సమితిలో చేరారు. ఆ పార్టీకి కూడా ప్రజాదరణ లేకపోవడంతో కొద్ది రోజులకే టీఅర్ఎస్ లో చేరారు. 2014, 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ టికెట్ ఆశించిన ప్రదీప్‌రావు ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు కూడా సిద్ధమయ్యారు. అయితే పార్టీ అధిష్టానం తనకు కీలక పదవి కేటాయిస్తానని హామీ ఇవ్వడంతో ఆయన వెనక్కి తగ్గారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే నరేందర్‌కు లేదా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకు లేదా ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు అసెంబ్లీ టిక్కెట్ ఇస్తారని భావించిన ఆయన పార్టీని వీడి బీజేపీలో చేరారు. వరంగల్ తూర్పు బీజేపీ అభ్యర్థి గా ప్రదీప్ రావు పోటీలో ఉన్నారు. త్రిముఖ పోటీ ఉన్న తూర్పు లో ప్రదీప్ రావు విజయం అనుమానమే!

# కరెంట్ ఇవ్వదని కాంగ్రెస్ పై కేసిఆర్ తప్పుడు ప్రచారం

## ఉచిత విద్యుత్ పథకాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ

## సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చుతాం

## రూ.15 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తాం



మంచిర్యాల, ప్రజాపాలన ప్రతినిధి:కరెంట్ ఇవ్వదని కాంగ్రెస్ పై కేసిఆర్ తప్పుడు ప్రచారం చేస్తు ప్రజలను మోసం చేసి అధికారం కోసం ఆరాట పడుతున్నడని చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పథకాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చుతాం మని, రూ.15 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తాంమని పేర్కొన్నారు. సింగరేణి లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు కు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సింగరేణి నుండి నేరుగా మెడికల్ రెఫరల్ హైదరాబాద్ కు వెళ్ళడానికి వీలుగా ప్రణాళిక రెడీ చేస్తామని తెలిపారు . కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పెట్టిన ప్రతి అంశం కార్యాచరణలో ఉంటదన్న ఆయన , 85 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవనుందని తాజా సర్వేలు చెప్పున్నాయని పేర్కొన్నారు. అవినీతిలో బిఆర్ఎస్ కూరుకు పోయిందని, ఎన్నికల సమయాల్లో ఇంటి ఇంటికి నల్ల నీళ్ల ఇయ్యకుంటే ఓట్లు అడగను అన్నాడు. చెన్నూరు లో ఎక్కడ చూసినా నీళ్ల సమస్య ఉందన్నారు.

**కాంగ్రెస్ ఆయాంలో లక్షా యాభై వేల ఇళ్లు ఇచ్చాం.**

కాంగ్రెస్ పార్టీ లాక్షా యాభై ఇందిరమ్మ ఇల్లులుఇచ్చినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ. 2 లక్షలను రూ 10 లక్షలు పెంచుతామన్నారు. రైతును కోటీశ్వరుడిని చేస్తా అన్న ముఖ్యమంత్రి ఆయనే కోటీశ్వరుడు అయ్యాడని విమర్శించారు. బాల్క సుమన్ ఎంపీ, ఎమ్మెల్యే గా ఉన్న ప్రజలకు చేసింది ఏమి లేదు.బిజెపి కి చిత్తశుద్ధి ఉంటే కవిత, కేసీఆర్, సంతోష్ రావ్ పై రెయిడ్స్ చేయాలి.జనక్ ప్రసాద్ ఏఐటీయూసీ సెక్రెటరీ జనరల్ .ప్రైవేటీకరణ కు కాంగ్రెస్ పార్టీ అని ఎట్లా చెప్తారు. బిఆర్ఎస్, బిజెపి కారణం అని మేము ఎక్కడైనా నిరూపించడానికి సిద్ధం.సింగరేణి బకాయిలు కేసీఆర్ తన స్వలాభం కోసం వాడుకున్నది నిజం కాదా.? సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారసత్వ నియామకాలు చేశారు,దానికి కాంగ్రెస్ ను ఎందుకు బద్నాం చేస్తారని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు..

## ఎన్నికలు సజావుగా జరిగేల పోలీస్ సిబ్బంది కృషి చేయాలి: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 24 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ సూచించారు. శుక్రవారం పాత కలెక్టరేట్ భవనం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బెండార లో ఉన్న సి,ఆర్,పి,ఎస్, బలగాలకు ఎన్నికల నిబంధనలు, భద్రత చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, నియమ నిబంధంగా నిర్వహించేందుకు సిఆర్పిఎస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఓటర్లు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే టట్లు చూసేలా బాధ్యత పోలీసు శాఖదే నని, సంఘ వ్యతిరేక వ్యక్తుల కార్యక్రమాలను అడ్డుకోవడం హింసాత్మక సంఘటనలు,జరగకుడా చూసుకోవాలన్నారు. ముందస్తుగా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. ఎన్నికలకు ఎవరు ఆటంకం కలిగించిన ఉక్కు పాదంతో అణిచివేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉండాలని, వెంటనే పై అధికారులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ కమాండెంట్ భిజేందర్ కుమార్, డిప్యూటీ కమాండర్ బ్రజేంద్ర కుమార్, డీఎస్పీ వెంకటరమణ, సీఐ రాజు, వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్, మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే తెలంగాణలో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



పరీక్షలకు సిద్ధపడి, కష్టపడి చదివితే ప్రశ్నాపత్రాల లీకేజీలు నిరుద్యోగుల భవిష్యత్తును దెబ్బతీశాయని, ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఓ యువతి ఆత్మహత్య చేసుకుంటే .. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అవమానించిందన్నారు. కాంగ్రెస్ పాలనలోని రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రాజస్థాన్లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని, కర్ణాటకలోనూ ఉద్యోగాల భర్తీకి కృషి జరుగుతోందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ కేలండర్ విడుదల చేస్తామని, ఎన్ని ఉద్యోగలను భర్తీ చేస్తున్నాం, దరఖాస్తుల ఆఖరి తేదీ, పరీక్ష తేదీ, ఫలితాల తేదీ ముందుగానే వెల్లడి చేస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావని, అప్పులు పేరుకు పోయాయని, తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని, భూమి లేని రైతులకు ఏటా రూ. 12,000 ఇస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఇక రైతుల భూములను తెలంగాణ ప్రభుత్వం కొల్లగొడుతోందని, భూ మాఫియా చెలరేగిపోతోందని, ఈ అక్రమాలను అడ్డుకుంటామని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

ఇక మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణనాతీతం అని, పిల్లల ఆరోగ్యం, కుటుంబ సమస్యలతో తల్లడిల్లిపోతున్నారని, గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు, వైన్ షాపులు పెరిగిపోయాయని, మహిళల ఆర్థిక ఇబ్బందులు తీర్చేందుకు నెలకు రూ. 2,500లు మహిళల ఖాతాల్లో జమ చేస్తామని, పిల్లల చదువుకు ప్రతి విద్యార్థికి రూ. 5లక్షల ఆర్థిక సాయం చేస్తామని, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. మహిళలకు రాష్టవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే తెలంగాణాలో పురోభివృద్ధి ఖాయమన్నారు.

# బిజెపి అభ్యర్థి ఆత్మారాం నాయక్ కే మా మద్దతు

## ఎమ్మార్పీఎస్ నాయకులు కేశవ్ రావు మాదిగ



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 24 (ప్రజాపాలన,ప్రతినిది) : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు మాదిగ ఆధ్వర్యంలో నో బి ఆర్ ఎస్, నో కాంగ్రెస్, అని,మా మద్దతు కమలం గుర్తుకే ఓటు వేసి, బిజెపి అభ్యర్థులనే గెలిపిద్దామని, పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆత్మారాం నాయక్ ను మాదిగ, మరియు ఉప కులాల ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతూ, బిజెపి పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలు మాదిగలను మోసం చేస్తున్నాయని అన్నారు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో దళిత ముఖ్యమంత్రి చేస్తామని, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు ఇస్తానని అన్నారు. ఇంతవరకు దళితులకు దళిత బందు కానీ మూడు ఎకరాల భూమి కానీ ఇవ్వలేదని, మాయ మాటలు చెప్పి మళ్ళీ ఓట్లు తండుకోని, గద్దెనెక్కడానికి చూస్తున్నాడని, కెసిఆర్ చెప్పే మాయమాటలు నమ్మవద్దని, కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆత్మారాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీలలో భారీగా చేరికలు

## 120 మంది తో ఆవిడపు ప్రణయ్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 24 (ప్రజాపాలన,ప్రతినిధి) : బిసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో 120 మంది యువకులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు, నిరుద్యోగులకు, మేలు చేసే బీఆర్ఎస్ పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు, సంక్షేమ హాస్టల్లు, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ల తో విద్యార్థులకు మేలు జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ని భారీ మెజార్టీతో గెలిపించడానికి మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యోజన సంఘం నాయకులు పాల్గొన్నారు.


**హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్‌సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

**నోటీస్**

విషయం: 31-10-2023న నియమించబడిన అదనపు డైరెక్టర్ల క్రమబద్ధీకరణ కోసం మరియు కంపెనీ సిఎఫ్ఒ నియామకానికి ఆమోదించటం కోసం కూడా 04-12-2023న జరగనున్న బోర్డు సమావేశం గురించి వర్తమానం.

యూనిట్: హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ (స్క్రిప్ కోడ్: 532041)

పై విషయానికి రిఫరెన్స్‌గా ఎక్స్ఛేంజికి ఇలా తెలియజేయబడుతుంది. దిగువ వాటిని పరిశీలించేందుకు మెస్సర్స్ హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం సోమవారం 04 డిసెంబర్, 2023న మధ్యాహ్నం 02.00 గం.లకు ప్లాట్ నెం.31, సాగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లోని కంపెనీ నమోదిత కార్యాలయంలో జరుగుతుంది.

1. 31-10-2023న కంపెనీ డైరెక్టర్ల బోర్డుచే నియమించబడిన అదనపు డైరెక్టర్ల క్రమబద్ధీకరణ కోసం మరియు కంపెనీ సిఎఫ్ఒ నియామకానికి ఆమోదించటం కోసం కూడా 29 డిసెంబర్, 2023న జరగనున్న కంపెనీ సభ్యుల అసాధారణ సర్వసభ్య సమావేశ ప్రకటన జారీచేయుటకు.
2. అధ్యక్షుని అనుమతితో ఏ ఇతర వ్యవహారమైనా.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరఫున
సం/-
వెంకట రామ మోహన్ రాజు జంపెన
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00060800)



**Format C-1**

**(for candidate to publish in Newspapers, TV)**

Declaration about Criminal cases.

(As per the judgement dated 25th September, 2018, of Han'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of address of Candidate: ALLEPU ANJAIAH, H.NO.13-6-839/1/12/B, Banjiwadi Karwan, Hyderabad 500006

Name of political Party : BAHUJAN SAMAJ PARTY

Name of of Election : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023

Name of Constitutency : 64 KARWAN

I Allepu Anjaiah a candidate of the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

| S.No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | 18-XVII Addl. Chief Metropolitan Magistrate | FIR NO 127 2023 CC No 8007of 2023 | SUMMONS | 143,448,332, 353,341,149 |

(B) Details about cases of conviction for criminal offences

| S.No. | Name of court & date (s) of other(s) | Description of offence(s) & purnishment imposed | Maximum purishment imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 25, నవంబరు 2023

# కాల్పుల విరమణ !

గాజాలో అమాయక పౌరులపై యూదు దురహంకార నెతన్యాహు ప్రభుత్వం ఆరువారాలుగా సాగిస్తున్న మారణ హౌమానికి స్వల్ప విరామం ప్రకటించడం ప్రపంచవ్యాపిత శాంతి ఉద్యమకారులకు లభించిన విజయమనే చెప్పాలి. కాల్పుల విరమణ' లేదా. 'మానవతా విరామం' ఏ పేరుతో పిలిచినప్పటికీ గాజా ప్రజలు నాలుగు రోజుల పాటు ఊపిరిపీల్చుకోడానికి, మరణాలు, విధ్వంసాలు నివారించేందుకు ఇదొక అవకాశం. అయితే, తాత్కాలిక కాల్పుల విరమణ శాశ్వత కాల్పుల విరమణగా మారాలి. పాలస్తీనా సమస్యకు రాజకీయ పరిష్కారం చూపేవరకు కాల్పుల విమరణ కొనసాగించేలా అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాల్సిన అవసరముంది. ఖతార్ మధ్యవర్తిత్వంలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రకటించిన సమయంలోనే ఇది కాల్పుల విరమణ కాదు, మానవతా విరామం మాత్రమే, నాలుగు రోజుల తరువాత మళ్లీ యుద్ధం కొనసాగిస్తామంటూ యుద్ధోన్మాది, యూదు దురహంకార నేత నెతన్యాహు హూంకరించడంలో ఆశ్చర్యం లేదు. కాల్పుల విరమణ డిమాండ్‌ను ఇజ్రాయిల్ కానీ, దానికి వెనక నుండి డబ్బు , ఆయుధాలు అందిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదం కానీ మొదటి నుంచి తిరస్కరిస్తూ వస్తున్నాయి. పశ్చిమాసియాలో అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధాలకు, గాజాలో ఇజ్రాయిల్ అమానుష దాడులకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు సంఘీభావంగా ప్రపంచవ్యాపితంగా పెల్లుబికిన ఉద్యమాల ఒత్తిడికి బైడెన్, నెతన్యాహులు తలొగ్గక తప్పని పరిస్థితి ఏర్పడింది. నెతన్యాహు యుద్ధోన్మాదాన్ని ఇజ్రాయిలీయులంతా సమర్థించడం లేదు. నెతన్యాహు అవినీతి, అసమర్థ నిర్వాకం, అమాయక పౌరులపై సాగిస్తున్న హత్యాకాండకు వ్యతిరేకంగా చాలా మంది ఇజ్రాయిల్ పౌరులు ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పాశ్చాత్య మీడియా వీటిని బయటకు రానీయకుండా తొక్కిపట్టేస్తున్నది. ఏడాది లోపు అధ్యక్ష ఎన్నికలు జరగనున్న అమెరికాలోనూ బైడెన్ పరిస్థితి అధ్వానంగా తయారైంది. దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థ, కార్మికుల నిజ వేతనాలు పడిపోవడం, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యానికి తోడు గాజాలో పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్‌కు వందల కోట్ల డాలర్ల నగదు, ఆయుధాలను రహస్యంగా అందజేయడంపై అమెరికన్లలో ఆగ్రహం ఎంతగా గూడుకట్టుకుని ఉందో వాషింగ్టన్‌లోని వైట్ హౌస్ ఎదుట లక్షలాది మందితో జరిగిన పాలస్తీనా సంఘీభావ ర్యాలీయే తెలియజేస్తోంది. చికాగో, న్యూయార్క్, అట్లాంటా ఇలా అమెరికాలోని ప్రధాన నగరాలన్నీ నిరసనలతో హోరెత్తాయి. చైనా, రష్యా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, అరబ్ దేశాలు కాల్పుల విరమణకు పిలుపునివ్వడం వీటన్నిటి ఫలితంగా ఇజ్రాయిల్, అమెరికా దిగిరాక తప్పలేదు. ఈ నాలుగు రోజుల విరామాన్ని తన సైనిక శక్తిని మరింతగా కూడదీసుకుని గాజాతో బాటు , దానిని ఆనుకుని వున్న సిరియా, లెబనాన్, ఇరాన్‌లపై దాడులకు దిగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలన్న దుష్ట తలంపు ఉన్నట్లు వస్తున్న వార్తా కథనాలను కూడా కొట్టిపారేయలేం. కాల్పుల విరమణ ఒప్పందం సవ్యంగా సాగితే హమాస్ తన వద్ద ఉన్న 236 మంది బందీల్లో మహిళలు, పిల్లలు 50 మందిని విడుదలజేస్తుంది. దీనికి బదులుగా ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్న 10 వేల మందిలో 150 మందిని 19 ఏళ్లలోపు మహిళలు, పిల్లలను విడుదలజేస్తుంది.ప్రతిరోజూ గాజాలోకి 300 సహాయక ట్రక్కులను ఇజ్రాయిల్ సైన్యం అనుమతిస్తుంది. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు, అమెరికా నిఘా డ్రోన్లను పరిమితం చేస్తారు. దీనిని నెతన్యాహు ప్రభుత్వం ఏ మేరకు గౌరవిస్తుందో చూడాలి. గాజాలో ప్రజలకు ఆహారం, నీరు, ఇంధనం, మందులు వంటి అత్యవసరాలను నిలిపివేసి, వారిని అశక్తులను చేయడం, టన్నుల కొద్దీ బాంబులు కురిపించడం ద్వారా జాతి నిర్మూలన చేయడమే నెతన్యాహు లక్ష్యంగా ఉంది. గత ఆరువారాల్లో ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 14,500 మందికిపైగా బలయ్యారు. వారిలో చిన్నారులే ఆరు వేల మంది వరకూ ఉన్నారు. 6,800 మంది ఆచూకీ లేదు. ఈ మారణకాండను ఆపాలని బ్రిక్స్ కూటమిలో సహచర సభ్య దేశాలన్నీ డిమాండ్ చేసినా భారత్ మాత్రం అమెరికాతో కలసి నెతన్యాహుకే మద్దతు పలకడం సిగ్గు చేటు. ఆన్‌లైన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన ముఖం చాటేశారు. భారత విదేశాంగ విధానాన్ని మోడీ రివర్స్ చేస్తున్నారు. పాలస్తీనాకు సంఘీభావం తెలపకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు ఆంక్షలు, నియంత్రణలు, నిషేధాలను విధిస్తున్నాయి. ఇజ్రాయిల్‌లో యూదు దురహంకారానికి బిజెపి, ఆరెస్సెస్ పూర్తి మద్దతునిస్తున్నాయి. విడి సావర్కర్ నుంచి నేటి దాకా వీటిది ఇదే వైఖరి. దీనికి వ్యతిరేకంగా కలకత్తాలోను, కేరళలోని కొచ్చి, ఇతర ముఖ్య పట్టణాల్లోను, వివిధ రాష్ట్రాల్లోను వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ర్యాలీలు నిర్వహించడం మంచి పరిణామం. పాలస్తీనా సమస్యకు ఒక్కటే పరిష్కారం. తూర్పు జెరూసలెం రాజధానిగా 1967 నాటికి ముందున్న సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా ఏర్పడాలి. ఇందుకు యుద్ధం కాదు, చర్చలే ఏకైక మార్గం. అంతవరకు కాల్పులవిరమణ కొనసాగించాలి.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# ముస్లింల జీవితాలను మార్చని పాలకుల విధానాలు




ముస్లింల జీవితాలను మార్చేందుకు తన హయాంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశామని నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఘనంగా చెప్పుకున్నారు. ఈ నెల 23న షాదీ తోఫా ప్రకటించారు. అయితే ఆయన పాలనలో రూపొందించిన మైనారిటీ సబ్‌ప్లాన్ అమలు గురించి మాటమాత్రంగా కూడా ప్రస్తావించడంలేదు. తనకు అధికారం ఇస్తే ముస్లింలకు అనేక కానుకలు ఇస్తానని ప్రధాన ప్రతిపక్ష నేత మరోసారి చెబుతున్నారు. సంక్షేమ పథకాలు మాత్రమే ముస్లింల జీవితాలను మార్చలేవని అనుభవం నేర్పుతున్నది. అయినా ఈ పార్టీలు మరలా అలాంటి హామీలే ఇస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో 11.5 శాతం మంది మైనారిటీలు ఉన్నారు. అందులో 10 శాతం మంది ముస్లిం మైనారిటీలు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన పూర్తయితే ఈ సంఖ్య మరింత స్పష్టంగా తెలిసే అవకాశం ఉంది. విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమం, వైద్యం తదితర రంగాలన్నిటిలో ముస్లింలు వెనుకబడి ఉన్నారు. దేశంలో 30 కోట్ల మంది ఉన్న ముస్లింలలో ఇప్పటికీ 43 శాతం మంది నిరక్షరాస్యులు, డిగ్రీ ఆపైన చదువుకున్న వారు కేవలం 6.96 శాతం. ఐఎఎస్ లలో 3, ఐఎఫ్ఎస్ లలో1.8, ఐపిఎస్ లలో 4, రైల్వే ఉద్యోగాల్లో 4.5, పోలీసు శాఖలో 6 శాతం మంది మాత్రమే ముస్లింలు ఉన్నారు. ఈ నాటికీ బాలకార్మికుల్లో 40 శాతం మంది ముస్లిం పిల్లలు ఉన్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుంది. ఎన్నికల సందర్భంగా ముస్లింల ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టేందుకు పాలక పార్టీల నాయకులు మసీదులకు వెళ్లడం, టోపీలు ధరించడం లాంటి విన్యాసాలు చేసేందుకు పోటీలు పడతారు. అనేక హామీలు ఇవ్వడం ఆ తరువాత వాటిని అమలు చేయకపోవడం పాలక పార్టీలకు అలవాటుగా మారింది. కేంద్రంలోని బిజెపి మతం ఆధారంగా ముస్లింలను వేరు చేసి, ప్రజల మధ్య శతృత్వాన్ని నూరిపోసి రాజకీయ లబ్ధి పొందేందుకు నిత్యం ప్రయత్నిస్తూనే ఉంది. ఒకవైపు అమలుకాని హామీలు, మరోవైపు విద్వేష ఘర్షణలు ముస్లింల జీవితాలను మరింతగా దిగజారుస్తున్నాయి. ముస్లింల జీవితాలను మార్చేందుకు తన హయాంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశామని నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఘనంగా చెప్పుకున్నారు. ఈ నెల 23న షాదీ తోఫా ప్రకటించారు. అయితే ఆయన పాలనలో రూపొందించిన మైనారిటీ సబ్‌ప్లాన్ అమలు గురించి మాటమాత్రంగా కూడా ప్రస్తావించడంలేదు. తనకు అధికారం ఇస్తే ముస్లింలకు అనేక కానుకలు ఇస్తానని ప్రధాన ప్రతిపక్ష నేత మరోసారి చెబుతున్నారు. సంక్షేమ పథకాలు మాత్రమే ముస్లింల జీవితాలను మార్చలేవని అనుభవం నేర్పుతున్నది. అయినా ఈ పార్టీలు మరలా అలాంటి హామీలే ఇస్తున్నాయి. అమలుకు నోచుకోని మైనారిటీ సబ్‌ప్లాన్ ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపొనెంట్ యాక్ట్-2022ను ప్రభుత్వం 2022 ఏప్రిల్ 20న ప్రకటించింది. రానున్న పది సంవత్సరాల్లో మైనారిటీల అభివృద్ధి, సామాజిక గౌరవం కోసం వారి జనాభా ఆధారంగా నిధులు కేటాయిస్తామని ఇందులో చెప్పారు. ఈ చట్టం ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో మైనారిటీల కోసం పది శాతం నిధులు కేటాయించాలి. ఈ సంవత్సరం మన రాష్ట్ర బడ్జెట్ రూ.2,79,279.27 కోట్లు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి మరియు మైనారిటీల సంక్షేమానికిగాను మొత్తానికి కలిపి కేటాయించినది రూ. 51,292 కోట్లు. మైనారిటీల సంక్షేమానికి 2020-23 బడ్జెట్‌లో రూ. 1330 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం రూ.750 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే గతం కంటే 44 శాతం తగ్గించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 23 వేల కోట్లు మైనారిటీల కోసం ఖర్చు చేశామని చెప్పింది ప్రత్యేకంగా మైనారిటీల కోసం చేసింది కాదు. అందరికీ అమలవుతున్న నవరత్నాల్లో భాగంగా ముస్లింలకు అందుతున్న సంక్షేమ పథకాల లెక్కలు వేరు చేసి చెబుతున్నారు. ఉదా: 2022-23 సంవత్సరంలో (2022 డిసెంబర్ వరకు చేసిన ఖర్చు) జగనన్న విద్యా దీవెన పథకం కింద 66,459 మంది మైనారిటీలకు రూ.130.96 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద రూ.67.79 కోట్లు, జగనన్న అమ్మఒడి కింద రూ.90.70 కోట్లు, వైఎస్సార్ వాహనమిత్ర రూ.4.92 కోట్లు, వైఎస్సార్ పెన్షన్ కింద రూ.549 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద రూ.82 కోట్లు నిధులు మైనారిటీ పేదలకు ఇచ్చినట్లు చెబుతున్నారు. వాస్తవంగా ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.11 లక్షల కోట్లు. మైనారిటీలకు అమలైన అన్ని రకాల సంక్షేమ పథకాలకు కలిపి చూసినట్లయితే వారికి అందింది రూ.23 వేల కోట్లు. అంటే కేవలం 2 శాతం నిధులు మాత్రమే. జనాభా ప్రకారం పది శాతం నిధులు కేటాయించి వుంటే లక్ష పదివేల కోట్లు ఖర్చు చేయాల్సివుండేది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాది మైనారిటీ కార్పొరేషన్‌కు రూ. 84 కోట్లు కేటాయించి అమలు చేయలేదు. దుల్హన్ పథకం (పేద ముస్లింల పెళ్ళి సహాయం) 48,693 మందికి అందాల్సిన సహాయాన్ని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిపివేసింది. చివరకు 2022లో హైకోర్టు జోక్యం చేసుకుంటే వైఎస్సార్ షాదీ తోఫా పేరుతో 2,200 మందికి సహాయం చేశారు. ఈ నెల 23న మరోసారి ఈ తోఫా ప్రకటించారు. రంజాన్ తోఫాకు కేవలం రూ.1.6 కోట్లు అంటే సగటున రెండు వందల రూపాయలు ఇచ్చి పండుగ చేసుకోమంటున్నారు.మైనారిటీ సబ్‌ప్లాన్ ప్రకారం పది శాతం నిధుల కేటాయించి ఖర్చు చేసి వుంటే ముస్లింల పరిస్థితి ఖచ్చితంగా మెరుగ్గా వుండేది. రాష్ట్రంలో స్వల్ప ఆదాయం వచ్చే వారిలో 62 శాతం మంది ముస్లింలే ఉన్నారు. వీరు ఎక్కువ భాగం పట్టణాల్లో, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాసం ఉంటూ మెకానిక్‌లుగా, మోటార్ కార్మికులుగా, తోపుడబండ్ల వ్యాపారులుగా, ఇంటిపనివారుగా, దర్జీలుగా, హొటల్, బీడీ కార్మికులుగా అసంఘటితంగా జీవిస్తున్నారు. వచ్చే ఆదాయం తక్కువ కావడంతో సహజంగానే విద్య, వైద్యం కొనగలిగే శక్తి తక్కువగా ఉంటుంది. అందుకే ముస్లింలలో నిరక్షరాస్యత, దారిద్ర్యం ఎక్కువగా వుంటుంది. ఈ సమస్యలను నిర్మూలించకుండా ముస్లింల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? తన క్యాబినెట్‌లో రెండుసార్లు మైనారిటీ వ్యక్తికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చానని ముఖ్యమంత్రి చెప్పుకోవడం రోగం ఒకటైతే మందు మరొకటి అన్నట్లుగా ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి తన పాలనాకాలంలో అమలు చేయలేదు. నాడూ మంత్రి పదవులు, స్పీకర్ పోస్టుల గురించి గొప్పలు చెప్పుకున్నారు. కొందరికి వచ్చే ఈ పదవుల వల్ల ఆయా తరగతుల్లోని ప్రజలు ఎలా అభివృద్ధి అవుతారో ఏలినవారికే ఎరుక మైనారిటీల పరిస్థితులపై కమిషన్లుదేశంలో మైనారిటీల పరిస్థితులపై ప్రభుత్వాలు వివిధ కమిషన్లను ఏర్పాటు చేశాయి. ఈ కమిషన్లన్నీ మైనారిటీలు అందులో ముస్లింల పరిస్థితుల గురించి ఆశ్చర్యపోయే నివేదికలు ఇచ్చాయి. ముస్లింలు విద్యా, ఉపాధి రంగాల్లో బాగా వెనుకబడ్డారని, వీరి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని 1983లో కేంద్ర ప్రభుత్వం నియమించిన గోపాల్‌సింగ్ కమిషన్ సిఫారస్సు చేసింది. వీరితో పాటు బౌద్ధుల గురించి చెప్పింది. బౌద్ధులను మాత్రం షెడ్యూలు కులాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలకు 15 సూత్రాల పథకాన్ని ప్రకటించి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసింది. 2004లో వామపక్షాల మద్దతుతో ఏర్పడిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం మైనారిటీ మతాలకు చెందిన ప్రజల స్థితిగతులపై జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ మరియు రంగనాథ్ మిశ్రా కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దేశమంతటా విస్తృతంగా పర్యటించి "ముస్లింలు సగటు పౌరుల కంటే అన్ని రంగాల్లోనూ తీవ్రంగా వెనుకబడినారు. కొన్ని అంశాల్లో దళితుల కంటే ఘోరమైన పరిస్థితుల్లో ఉన్నారు. సంక్షేమ పథకాల్లో, ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు అందాల్సిన వాటా ప్రకారం వీరికి అందడంలేదు" అని స్పష్టంగా నివేదించాయి. 2007లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ ముస్లిం మహిళల్లో నిరక్షరాస్యులు ఎక్కువని, బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీరిలో స్వంత వ్యవసాయ భూమి లేని వారు అత్యధికులని చెప్పింది. ఈ స్థితి నుండి వారిని అభివృద్ధి చేయడానికి ముస్లిం మైనారిటీలకు 10 శాతం ఇతర మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ప్రభ్వుత్వ సంక్షేమ పథకాల్లో వీరి వాటాకు తగ్గట్టుగా పొందేందుకు అవసరమైన నిధులను కేటాయించాలని సిఫారసు చేసింది. అన్ని రంగాల్లో అత్యంత వెనుకబాటుకు గురైన ముస్లింలను ప్రస్తుత కేంద్రం బిజెపి ప్రభుత్వం శత్రువులుగా ప్రచారం చేస్తూ వారిని మరింత వెనుకబాటుకు గురిచేస్తున్నది.రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చినా అమలు చేయలేదు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలన తర్వాత 2022లో మైనారిటీ సబ్‌ప్లాన్ చట్టం చేసి దాని అమలుకు అవసరమైన నిధులు కేటాయించడంలేదు. కొంతమంది ముస్లిం నాయకులకు పదవులు ఇచ్చి అత్యధికమంది ముస్లింల అభివృద్ధికి చర్యలు తీసుకోకుండా సాధికారికత సాధించేశామంటున్నారు. రాష్ట్రంలో అధ్యాపకులు లేక ఉర్దూ పాఠశాలలు మూతపడుతున్నాయి. ఉన్న కొద్దిపాటి మైనారిటీ విద్యాలయాలు తీవ్రమైన అసౌకర్యాల మధ్య మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. యునానీ వైద్య కళాశాలలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. వక్ఫ్ భూములు 65,773.63 ఎకరాలు ఉండగా అందులో 36 వేల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. ఈ భూములను ఆక్రమించుకున్న వారిలో అత్యధికులు రాజకీయ నాయకులు. వారి నుండి ఆ భూములను స్వాధీనం చేసుకుని పేద ముస్లింల అభివృద్ధికి ఉపయోగించవచ్చు. అలాంటి చర్యలు తీసుకోవడానికి గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా లేవు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ముస్లింలపై జరుగుతున్న దాడులను, పౌరసత్వ చట్టాలను, విద్వేష ప్రచారాలను వ్యతిరేకించకపోగా పార్లమెంట్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరుస్తున్నాయి. ముస్లింల ఉపాధిని దెబ్బ తీస్తున్న ప్రభుత్వ విధానాలుప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు పేదలను మరింత పేదలుగా మారుస్తున్నాయి. ఈ విధానాలు అత్యధికమంది ముస్లింలు జీవిస్తున్న అనేక స్వయం ఉపాధి వృత్తులను ధ్వంసం చేస్తున్నాయి. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతున్నాయి. పట్టణాల్లో ముస్లింల జీవనోపాధిగా ఉన్న మెకానిక్, దర్జీ పనులు, బీడీ, ఆటో లాంటి వృత్తులు కుదించుకుపోతున్నాయి. కార్పొరేట్ మాల్స్ రావడంతో చిన్న వ్యాపారాలు, తోపుడుబండ్లపై ఆధారపడిన ముస్లిం కుటుంబాల బతుకులు దుర్భరంగా మారాయి. పట్టణ ప్రాంతాల్లో నివాస స్థలాలు లేక ముస్లింలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి అనేది ముస్లింల సామాజిక చైతన్య ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు సంఘటితం కావడం ఆవశ్యకం.

## రాష్ట్రం రాకమున్పు

రాష్ట్రం రాకముందు రాళ్ల చెలుక
కరెంటు లేని కాలం
నెర్రలిడిసిన నేల
పంట పండని బీడు చెలుకలు
ఎండిపోయిన ఊరి చెరువులు
ఊరిలో తాగునీటి కరువులు
సేద్యమంటే భయమై చెలక విడిసిన వైనం
అప్పులతో రైతు రాలిన రోజులు
దిన దిన గండమై దిక్కులు చూసిన నాడు
కరెంటు కోసం కావలి కాసిన రోజులు
రాత్రంతా బోరు కాడ నిద్రకాసెను నాడు

రైతునే నేడు రాజు చేసేను చూడు
నింగి గంగను ఏ భగీరథుడు తెచ్చేనో?
పొలములో పొంగి పారేగంగా
ఏటి నుండి నీటిని ఎవరు తెచ్చే
బక్కపలుచని భగీరథుడే కదా !
కొత్త కొత్త పథకాలు కోరి తెచ్చిండు
ఇంటింటికి సాయం అందజేసిండు
సకల జనులకోసం సంక్షేమ పథకాలు
రైతు బాధలు లేని రాష్ట్రమే మనది
కల్యాణ లక్ష్మి కారకుడు ఎవరు?



రైతు బీమా సృష్టించిన రాజు ఎవరు?
అమ్మలాంటి అభివృద్ధిని అడ్డుకుంటే
ఆకలి రాజ్యం ఆవహించినట్టే !

**దేవరపాగ కృష్ణయ్య**

## టిడిపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిక



ఇబ్రహింపట్నం నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి :కెసిఆర్ పరిపాలన అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చేయాలని మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కెసిఆర్ పథకాలను చూసి బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తలారి సత్యనారాయణ టిడిపి కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దూదిమెట్ల జంగయ్య మైనార్టీ నాయకులు రహిమ తుల్లా తదితరులకు శాలువా కప్పి బి ఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు డాక్టర్ చిక్కుడు గుండాలు,ఎంపీటీసీ కుందవరం సుమతమ్మ లోహిత్ రెడ్డి,దె%శీ%దీ మాధవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొంగల యాదగిరి,యూత్అధ్యక్షులు సోమరాజు శ్రీకాంత్,కార్యదర్శి పోలే శివ,బైర్ శివ, పాలోజి శివ, బోదాసు శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టసుఖాలను తెలుసుకునే నాయకుడిని ఎన్నుకోవాలి:బీజేపీ అభ్యర్థి ప్రభాకర్



మేడిపల్లి, నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రజల కష్టసుఖాలను తెలుసుకునే నాయకుడిని ఎన్నుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రజలకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి ప్రభాకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ సాయిబాబా కాలనీ, సాయి నగర్, పద్మారావు నగర్, వంపుగూడ, సాకేత్, తదితర కాలనీలలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడికే , ప్రజల గురించి అవగాహన ఉంటుందని, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటాడని, అటువంటి నాయకుడిని మీరు ఎన్నుకోవాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాలు విషయంలో ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ,మహిళా భవన్, లు మంచినీటి సరఫరా ట్యాంకులు ఇవన్నీ కూడా తాను ఉన్నప్పుడు చేసినవేనని ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ గాని ఎమ్మెల్యే గాని పట్టించుకున్న దాఖలు లేవని అన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన యాదవ సంఘం నాయకులు



మేడిపల్లి, నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఐడిఎ నాచారంలోని స్వాగత్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ లక్ష్మారెడ్డిని గెలిపించుకున్నట్లయితే ఈ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు చూస్తారని, మరి ఉప్పల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలిపారు. అనంతరం శాంతి సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా ఎంతోమందికి లబ్ధి చేకూరిందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పని చేస్తానని, యాదవ సంఘం సంక్షేమానికి కృషి చేస్తానని కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం యాదవ సంఘం నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని, తమ గొల్ల కురుమలకు చేయూతనిస్తు గొర్రెల పంపిణీ చేయటం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లుగా యాదవ సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్, సర్వ బాబు యాదవ్, అల్లాడి కృష్ణ యాదవ్, బొడ్డు బాలయ్య యాదవ్, సర్వసత్తయ్య యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్ మరియు యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం

### అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి, నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్నికల ప్రచారంలో భాగంగాపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కార్పొరేషన్ లోని పలు డివిజన్లో గడప గడపకు కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ జంట కార్పొరేషన్లలో ఎస్ఎన్డిపి కాలువ ఏమైంది, ఫ్లైఓవర్ ఎందుకు పూర్తి చెయ్యలేదు,డిగ్రీ కాలేజీ ఏమైంది,ఇంటర్మీడియట్ కాలేజీ ఏమైందిపైసలతో ఓట్లు పడే కాలం పోయింది. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారు. రానున్న రోజుల్లో మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో పీర్జా దిగూడ ప్రజాప్రతినిధులు , యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్ , ఎస్సీ సెల్ , బిసి సెల్ , సిపిఐ నాయకులు మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లారెడ్డి గెలుపు కోసం కార్పొరేటర్ యుగేందర్ రెడ్డి ఇంటింటా ప్రచారం



మేడిపల్లి, నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి, అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బిజెపి ముమ్మర ప్రచారం

## ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ కు ప్రజలు బ్రహ్మరథం



ఇబ్రహింపట్నం నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని జన్మరం కాలనీ, అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపూర్, కొత్త గూడ క్రాస్ రోడ్, బాట సింగారం, జాఫర్ గూడ, మజీద్ పూర్, గుంతపల్లి, అనాజ్ పూర్, ధర్మన్నగూడ, గండి చెరువు, లష్కర్ గూడ, ఇనాంగూడ గ్రామాల్లో ఇంటింటికి బిజెపి నినాదంతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బూర నర్సయ్య మాట్లాడుతూ నకిలీ సర్వేలు, తప్పుడు ప్రచారాలలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పోటీ పడుతున్నాయని, అబద్దాలతో, సామాజిక మాధ్యమాల్లో పెయిడ్ ప్రమోషన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇటువంటి ప్రచారాలకు, అలవికాని పథకాల ప్రలోభాలకు ప్రజలు గురికావొద్దని తెలిపారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. నోముల దయానంద్ గౌడ్ సౌమ్యుడు, గుణవంతుడు, దాయాగుణం కలిగిన నేత అని, ఇటువంటి నేతను గెలిపించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. అనంతరం దయానంద్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా బిజెపి పుంజుకుందని, ప్రతి గ్రామంలో బిజెపికి బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను, క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రతిరోజు పూర్తి స్థాయిలో బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి ప్రజల్లో ఉన్నామని, వారందరి ఆశీర్వాదం తనకు ఉందని అన్నారు. కాంగ్రెస్ బీఆరెస్ ల దనప్రవాహం బిజెపి గెలుపును ఆపలేదని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలాధ్యక్షులు బండిగారి విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దీనావస్థలో ఉంటే, బీఆరెస్ పాలనలో ఇబ్రహీంపట్నం కనీస అభివృద్ధికి కూడా నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఎవ్వరూ ఊహించని రీతిలో దయానంద్ గౌడ్ విజయం సాధిస్తుందన్నారు. మనమంతా బిజెపికి ఓటువేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, జంగమయ్య గౌడ్, పాపయ్య గౌడ్, బలిజగూడ సర్పంచ్ వీరాస్వామి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, బొడిగె గోవర్ధన్, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు, నిట్టు శ్రీశైలం, యాదగిరి, మండల అధ్యక్షురాలు సురేఖ, మీనాక్షి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ సాయి, యువమోర్చా ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ పాల్గొన్నారు.

## వ్యక్తిగత క్రమశిక్షణతోనే లక్ష్యాన్ని చేరుకోవచ్చు: హెచ్ సి యు ప్రొఫెసర్ జిలాని

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన, పుస్తక పఠనం వంటి వాటిని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ జిలానీ సూచించారు. ఆరోరా కాలేజీలో ఆలాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. వివిధ రంగాలలో ఉన్నత శిఖరాల అధిరోహించిన వ్యక్తుల జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా ఎంతో ప్రేరణ లభిస్తుందని అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్య బుద్ధులను అందించడం ద్వారా మంచి సమాజ నిర్మాణం ఏర్పడుతుందని అన్నారు. ఈసందర్భంగా ఎంబీఏ, ఎంసీఏ రూపొందించిన డీవీడీని క్వానిట్ టెక్నో సాఫ్ట్ సీఈఓ అమర్నాథ్, కాలేజీ ప్రిన్సిపల్ ప్రధోష్ చంద్ర పట్నాయక్ లతో కలిసి






ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.




















# ఎన్నికల విధుల్లోకి టీచర్లు...

కడప, నవంబర్ 24, :ఏపీలో ఎన్నికల కసరత్తు మొదలైంది. ఇప్పటికే ఓటర్ల జాబితా పైన ఫోకస్ చేసిన ఎన్నికల సంఘం..తాజాగా ఎన్నికల విధుల ఖరారు పైన చర్యలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని శాఖల వారీగా ఉద్యోగుల వివరాలు కేటగిరీలవారీగా పంపాలని జిల్లా కలెక్టర్లను కోరినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మోడల్ స్కూళ్లలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు సహా అందరి వివరాలూ ఇవ్వాలని స్పష్టం చేశారు. టీచర్లకు బోధన, విద్యా సంబంధిత అంశాలు మినహా ఎలాంటి బోధనేతర పనులు అప్పగించకూడదంటూ గతంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకవేళ ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడి అదనపు సిబ్బంది అవసరమైతే... అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించిన అనంతరం అవసరమైతే మాత్రమే టీచర్ల సేవలు వాడుకోవాలని స్పష్టంచేసింది. దీంతో, ఎన్నికల విధుల నుంచి ఉపాధ్యాయులను తప్పించే ప్రయత్నం చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. కానీ, ఎక్కడా కూడా ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు పాల్గొన కూడదని పేర్కొనలేదు. ఇక, ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా తాజాగా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. జిల్లాల్లోని అన్నిశాఖల వివరాలు, కేటగిరీల వారీగా పంపాలని కోరినట్లు సమాచారం. వీటిపైన జిల్లా కలెక్టర్లు ఆయాశాఖల అధికారులను అప్రమత్తం చేశారు. అన్నిశాఖల అధికారులతోపాటు ఎన్నికల సంఘం ఆదేశాలతో విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల వివరాలు కేటగిరీలవారీగా సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉపాధ్యాయులను పీవోలుగా, ఏపీవోలుగా, ఇతర పోలింగ్ అధికారులుగా విధుల్లోకి తీసుకోవడంపై సంసిద్ధత జాబితాను సిద్ధం చేయాలంటూ ఎంఈవోలను కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు క్యాడర్‌వైజ్‌గా డిసెంబరు 25లోపు జిల్లా కలెక్టర్‌కు పంపాలని జిల్లా ప్రజాపరిషత్, మున్సిపల్, మోడల్ స్కూల్, ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు పంపినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం నిర్ణయం:ఎన్నికల విధుల నుంచి ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలంటే ఎన్నికల కమిషనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల నుంచి ఎంత మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు....ఎంతమంది ఎన్నికల విధులకు అవసరం అనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలా వద్దా అనేది ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది. అంటే ఎన్నికల విధుల్లో ఎంత మంది సిబ్బంది అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులు అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులకు ఏఏ విధులు కేటాయించాలి వంటి అంశాల్లో కేంద్ర ఎన్నికల సంఘమే తుది నిర్ణయం. దీంతో, ఇప్పుడు ఎన్నికల్లో విధుల పైన ఉపాధ్యాయుల సంసిద్ధత తీసుకోవాలని మెమోలో సూచించటంతో విధుల కేటాయింపుపైన చర్చ మొదలైంది.

# 27 నుంచి 3 వరకు కులగణన..

విజయవాడ, నవంబర్ 24, :ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎలక్షన్ ఫీవర్ నెలకొంటోంది. వైసీపీ సర్కార్ కు మరో నాలుగు నెలల వ్యవధి మాత్రమే ఉంది. అందుకే కీలక నిర్ణయాలు దిశగా జగన్ సర్కార్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఏపీలో కుల గణన ప్రక్రియ ప్రారంభమైంది. దీనిని మరింత వేగవంతంగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కుల గణనకు సంబంధించి సచివాలయాలకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణనను వారం రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పైలెట్ ప్రాజెక్టు కింద వేర్వేరు చోట్ల కుల గణన చేపట్టారు. ఈనెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు వారం రోజులపాటు ప్రతి ఇంటిని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు జల్లెడ పట్టనున్నారు. మొత్తం 20 అంశాలకు సంబంధించి వివరాలు సేకరించనున్నారు. ఒకవేళ ఎవరైనా అందుబాటులో లేకపోతే.. గణన పూర్తయిన తర్వాత.. మరో వారం రోజులు పాటు ఇటువంటి వారి కోసం సమయాన్ని కేటాయించనున్నారు. అయితే నేరుగా ఆ కుటుంబ సభ్యుల సచివాలయాలకు వెళ్లి వివరాలు అందించాల్సి ఉంటుంది. ఈ కుల గణనకు సంబంధించి ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించారు. వివరాలు



సేకరించేటప్పుడు, ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్క్రీన్ షాట్ కానీ, వీడియో రికార్డింగ్ చేసేందుకు వీలు లేకుండా ప్రత్యేక యాప్ ను రూపొందించారు. సర్వేలో భాగంగా చిరునామా, కుటుంబసభ్యుల సంఖ్య, వివాహ వివరాలు, కులం, ఉప కులం, మతం, రేషన్ కార్డు నెంబర్, విద్యార్హత, ఇంటి వివరాలు, వంట గ్యాస్ తో పాటుగా ఉపాధికి సంబంధించిన వివరాలు సేకరించనున్నారు. ఈ కులగణన ప్రక్రియతో రాజకీయ లబ్ధి చేకూరుతుందని వైసీపీ సర్కార్ ఆశిస్తోంది. ఇప్పటికే బీసీ కులాల జాబితా విషయంలో కొన్ని సామాజిక వర్గాలకు ఉపశమనం కలిగిస్తూ జగన్ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఏకంగా కుల గణన ప్రక్రియ చేపడుతుండడం విశేషం. అయితే పూర్తిస్థాయి మ్యానువల్ విధానంలో చేయాల్సి ఉన్న గణన.. మొబైల్ యాప్ లో రూపొందిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. దీని ద్వారా సక్రమమైన సమాచారం అందుతుందా? లేదా? అన్న అనుమానాలు ఉన్నాయి. అదే సమయంలో వలంటీర్లకు భాగస్వామ్యం చేయడంతో పక్కదారి పడుతుందా? అన్న విమర్శలు వస్తున్నాయి. అయితే గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కుల గణనకు జగన్ సర్కార్ ముందుకు రావడం విశేషమే.

### సక్సెస్ అయిన పైలెట్ ప్రాజెక్ట్

ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కుల గణనను వారం రోజుల్లోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 3లోగా సర్వే పూర్తి చేయాలని గ్రామ,వార్డు సచివాలయాలకు మార్గదర్శకాలు అందాయి. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో 3 గ్రామ సచివాలయాలు, 2 వార్డు సచివాలయాల పరిధిలో సర్వే నిర్వహించారు. ఇవి విజయవంతం కావడంతో ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. డిసెంబరు 3 నాటికి సర్వే పూర్తి చేయాని, సర్వేలో వాలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 20కి పైగా అంశాలపై సమాచారం సేకరించనున్నారు. సర్వే కోసం వాలంటీర్లు ఇళ్లకు వచ్చిన సమయంలో ఇంటికి తాళం వేసి ఉన్నా.. కుటుంబ సభ్యులు ఇళ్ల దగ్గర లేకపోయినా వారి వివరాల నమోదు కోసం సర్వే పూర్తయిన వివరాల నమోదుకు తరువాత మరో వారం గడువు ఇవ్వనున్నారు. ఆ సమయంలో సంబంధిత కుటుంబసభ్యులే సచివాలయాలకు వెళ్లి వివరాలు అందించాలి. కుల గణన సర్వే వివరాల నమోదుకు వాలంటీర్ల సెల్‌ఫోన్లలో ప్రత్యేక యాప్ ఇన్‌స్టాల్ చేస్తున్నారు. సర్వే ప్రారంభం నుంచి ముగింపు వరకు వాలంటీర్లు ఒకే ఫోన్ వినియోగించాల్సి ఉంటుంది. సర్వేలో భాగంగా కుటుంబాల నుంచి వివరాలు సేకరించేటప్పుడు, సర్వే పూర్తి అయిన తరువాత స్క్రీన్ షాట్ తీయకుండా యాప్‌లో డిజైన్ చేశారు. సమగ్ర కులగణన సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరి వివరాలు సేకరిస్తారు. వ్యక్తిగత చిరునామా, కుటుంబ సభ్యుల సంఖ్య, వివాహం జరిగిందా, లేదా, 'కులం, ఉపకులం, మతం, రేషన్ కార్డు నంబరు, విద్యార్హత, ఇంటి రకం, నివాస స్థల విస్తీర్ణం, వ్యవసాయ భూమి విస్తీర్ణం, మరుగుదొడ్డి రకం, వంట గ్యాస్, తాగునీటి సదుపాయం ఉందా వంటి వివరాలను నమోదు చేస్తారు. ఇంట్లో ఉన్న పశువుల సంఖ్య తదితర వివ రాలను సేకరిస్తారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటినే శాశ్వత చిరునామాగా పరిగణిస్తారు. కుటుంబంలో ఎవరైనా వ్యక్తి చనిపోతే అదే కుటుంబంలోని మరొకరు దాన్ని ధ్రువీకరిస్తూ వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కులగణనకు సిద్ధంగా ఉండాలని గ్రామ, వార్డు సచివాలయ శాఖ అడిషనల్ డైరెక్టర్ ధ్యానచంద్ర అధికారులకు సూచించారు. ఇప్పటికే శ్రీకాకుళం, డా. అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, పొట్టి శ్రీరాములు నెల్లూరు, వైయస్‌ఆర్ జిల్లాల్లో ఎంపిక చేసిన సచివాలయాల్లో జరుగుతున్న 'కులగణన ప్రయోగాత్మక సర్వే'ను సమీక్షించారు. ప్రాథమికంగా ఎదురైన సమస్యల పరిష్కారంపై అధికారులతో చర్చిం చారు. సర్వే కోసం రూపొందించిన యాప్‌లో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని సూచనలు చేశారు. ఈ–కేవైసీ నమోదులో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి గుర్తింపు కోసం ఫేషియల్, ఓటీపీ, వేలిముద్ర తదితర సౌకర్యాలు కల్పించారు

# పోయిన మూడు మొబైల్ ఫోన్లు రికవరీ

## సీ ఈ ఐ ఆర్ యాప్ ప్రవేశపెట్టిన డిజిపి అంజనీ కుమార్

## చోరీకి గురైన మొబైల్ ఫోన్ రికవరీ మరింత ఈజీ



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీసులు కేవలం 20 రోజుల వ్యవధిలో మొబైల్ ఫోన్ ను తిరిగి రాబట్టారు. రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ అందుబాటులోకి తీసుకువచ్చిన నూతన సీ ఈ ఐ ఆర్ యాప్ మొబైల్ ఫోన్ రికవరీ కి ఎంతగానో ఉపయోగపడింది. ఇబ్రహీంపట్నం కి చెందిన నాగరాజు , శివ మరియు మాధవ్ మన్నేగుడ సంబందించిన మొబైల్ ఫోన్ లు జేబు నుండి పడిపోయినాయి. ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం పోలీసులు సీ ఈ ఐ ఆర్ యాప్ ను వినియోగించి ఐ ఎం ఈ ఐ నెంబర్ ఆధారంగా మూడు మొబైల్స్ రికవరీ చేసారూ .ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సిఐ గోవింద్ రెడ్డి మరియు డి.ఐ. బబ్యా నాయక్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ చోరీకి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. వీలైనంతవరకు మొబైల్ ఫోను రికవరీ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాగరాజు మరియు శివ నుంచి పడి పోయిన మొబైల్ ఫోన్ రికవరీలో ఇబ్రహింపట్నం పి.యస్ యస్.ఐ మైబెల్లి, రిసెప్షన్ కానిస్టేబుల్ లు కవిత, బాబురావు, క్రైమ్ స్టాఫ్ నగేష్ కోటేశ్వర్ రావ్ ఎంతో కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్ రికవరీలో ఇబ్రహీంపట్నం పోలీసులు చేసిన కృషి అభినందనీయమనిహాఅన్నారు.


# ఆనం అన్నంత పనిచేస్తున్నారు



నెల్లూరు, నవంబర్ 24,:నెల్లూరు టిడిపిలో మరో వివాదం. మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పార్టీలో చేరకముందే.. జిల్లాలో టిడిపి తనదేనన్నట్టు వ్యవహరిస్తున్నారు. అది పాత టిడిపి నాయకులకు మింగుడు పడడం లేదు. ఎప్పటినుంచో పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్న తమను కాదని.. ఆనం రామ నారాయణ రెడ్డి కి ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జిల్లాలో మాజీ మంత్రి నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లాంటి సీనియర్లు ఉండగా.. ఇంకా పార్టీలో చేరిన ఆనం హవా చలాయించడం ఏమిటని టిడిపి నేతలు లోలోపల రగిలిపోతున్నారు. ఆనం రామనారాయణ రెడ్డి సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిత్వ శాఖలను సైతం నిర్వర్తించారు. కానీ రాజశేఖర్ రెడ్డి కుమారుడు జగన్ తో అంత సన్నిహిత సంబంధాలు తక్కువ. 2014లో టిడిపి అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో చేరారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ పిలుపుమేరకు ఆ పార్టీలో చేరారు. పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ మంత్రి పదవి దక్కలేదు. అప్పటినుంచి పార్టీకి దూరమవుతూ వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారన్న కారణంతో సస్పెన్షన్కు గురయ్యారు. తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. లోకేష్ పాదయాత్రలో సైతం అన్నీ తానై వ్యవహరించారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో జరిగిన ఆందోళనలో సైతం పాల్గొన్నారు. త్వరలో చంద్రబాబు సమక్షంలో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జిల్లా టిడిపిలో కీలకం తానే నన్న రేంజ్ లో వ్యవహరించడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో వెంకటగిరి నుంచి మరో మారు తాను బరిలో ఉంటానని తనకు తానుగా ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో ఆ నియోజకవర్గ టిడిపి బాధ్యులు ఆనం తీరును తప్పుపడుతున్నారు. హై కమాండ్ తో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధపడుతున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేకురుగొండ్ల రామకృష్ణ, డాక్టర్ మస్తాన్ యాదవ్ పెద్దదిక్కుగా ఉన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఇప్పుడు ఆనం రామనారాయణరెడ్డి టిడిపిలోనే చిన్న నాయకుడిని మొదలుకొని.. పెద్ద స్థాయి నేత వరకు అందరికీ ఫోన్ చేసి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని.. సహకరించాలని కోరడం వివాదంగా మారుతోంది. ఈ విధంగా తనకు తాను అభ్యర్థిగా ప్రకటించుకోవడం ఏమిటని ఆ ఇద్దరు నేతలు ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్లకు ఒకసారి పార్టీ మారే ఆనం రామనారాయణరెడ్డి విషయంలో హై కమాండ్ ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచిస్తున్నారు. దీంతో పార్టీలోకి ఎంట్రీ ముందే ఆనం రామనారాయణరెడ్డి టిడిపికి తలనొప్పిగా మారడం విశేషం.

# 10 లక్షల కోట్లకు చేరిన అప్పులు

విజయవాడ, నవంబర్ 24, :వాస్తవానికి సంక్షేమ పథకాలు మాటున పంచింది తక్కువే. కానీ అన్ని లెక్కలు కట్టి సంక్షేమ అమలు చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, రైతుల ధాన్యం కొనుగోళ్ల సైతం పంచుడు జాబితాలోనే వేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వ అప్పు దాదాపు పదిలక్షల కోట్లు. నేరుగా రుణాలతో పాటు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పులు దాదాపు పది లక్షల కోట్లకు చేరాయి. కానీ దొంగ లెక్కల తో కేవలం నాలుగు లక్షల కోట్లతో సరిపెడుతున్నారు. కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు తమవి కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. అయితే పథకాల ద్వారా రెండున్నర లక్షల కోట్లు పంచామని సీఎం జగన్ చెబుతున్నారు. మరి మిగతా ఏడున్నర లక్షల కోట్లు ఏమయ్యాయి అంటే సమాధానం చెప్పలేని స్థితిలో జగన్ సర్కారు ఉంది. కనీసం దీనిపై శ్వేత పత్రం విడుదల చేసే ధైర్యం కూడా లేదు. వాస్తవానికి సంక్షేమ పథకాలు మాటున పంచింది తక్కువే. కానీ అన్ని లెక్కలు కట్టి సంక్షేమ అమలు చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రభుత్వ ఉ




ద్యోగుల జీతాలు, రైతుల ధాన్యం కొనుగోళ్ల సైతం పంచుడు జాబితాలోనే వేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ స్థాయిలో అప్పులు రాష్ట్ర ప్రయోజనాలకు వినియోగించి ఉంటే.. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధించి.. ప్రగతిపథం వైపు అడుగులు వేసేది. అమరావతి కట్టాలంటే డబ్బులు లేవు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలంటే నిధుల కొరత. కానీ అప్పులు చూస్తే మాత్రం చాంతాడంత కనిపిస్తున్నాయి. కనుచూపుమేరలో ఉపశమనం కలిగించే పరిస్థితి లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ కట్టుకుంటూ పోతే.. దాని విలువ పెరిగేది. ఆదాయం సమకూరేది. 30 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉంటే పోలవరం బహుళార్థక సాధక ప్రాజెక్టుగా సేవలు అందించేది. రాష్ట్రంలో కరువు ఛాయలు అనేవి ఉండేవి కావు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేవి. కానీ పంచుడే తప్పు.. శాశ్వత అభివృద్ధి పనులేవీ చేయలేకపోవడం ముమ్మాటికి జగన్ వైఫల్యమే. ప్రజల జీవన ప్రమాణాలను పెంచామని వైసీపీ ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. ఊహ నా మేధావులు సమర్థిస్తున్నారు. కానీ ఈ అప్పుల గుదిబండ ఏమిటనేది మాత్రం ఎవరు చెప్పలేకపోతున్నారు. అప్పు చేయడం తప్పు కాదు కానీ.. ఆ అప్పునకు లెక్క చూపకపోవడమే పెద్ద తప్పు. సంక్షేమ పథకాల మాటున లూటీ జరిగింది. నాడు నేడు పథకంలో భాగంగా జగనన్న విద్య కానుక కిట్లు అందించారు. ఆ కానుకలు అందించే బాధ్యతను అస్మదీయ కంపెనీకి కట్టబెట్టారు. పాఠశాలల్లో ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. ఆ ఫర్నిచర్ సరఫరా చేసే బాధ్యతను సొంత సంస్థకు కట్టబెట్టారు. ఇలా ప్రతి పథకం వెనుక లూటీ ఉంది. అమ్మ ఒడిలో ప్రతి విద్యార్థికి 15000 అందిస్తున్నారు. అందులో పాఠశాల నిర్వహణ గాను 2000 రూపాయలు పక్కదారి పట్టించారు. ఇలా ప్రతి పథకంలోనూ అస్మదీయ ప్రయోజనాలే అధికం. గత ప్రభుత్వంలో చంద్రబాబు చూసి చూడనట్టుగా వ్యవహరించాలని.. కొందరికి ప్రయోజనం కలిగించారని కేసులు నమోదు చేశారు. ఆ లెక్కన చూసుకుంటే సీఎం జగన్ తో పాటు అనుకూలమైన అధికారులపై ఎన్ని కేసులు నమోదు చేయాలో.. వారికే ఎరుకు.

# ఓబీసీల్లోకి తూర్పు కాపులు...

రాజమండ్రి, నవంబర్ 24, :ఏపీలో తూర్పు కాపుల ప్రస్తావన రాగానే వెంటనే గుర్తుకొచ్చే ప్రాంతం ఉత్తరాంధ్ర. ఈ ప్రాంతంలోని మూడు ఉమ్మడి జిల్లాలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో ఎక్కువగా తూర్పు కాపుల సామాజిక వర్గ ప్రభావం కనిపిస్తుంది. అలాగే ఇక్కడి వెనుకబాటు తనం కారణంగా ఇతర ప్రాంతాలకు వలసపోయిన తూర్పు కాపుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అయితే కాపులతో పోలిస్తే వీరిలో ఉన్న వెనుకబాటు తనం కారణంగా వీరిని గతంలో ప్రభుత్వాలు బీసీల జాబితాలో చేర్చాయి. కానీ ఉత్తరాంధ్రలో ఉంటున్న తూర్పు కాపులకు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయి. 2014 ముందు వరకూ ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులకు కూడా కేంద్ర ప్రభుత్వ ఓబీసీ రిజర్వేషన్ ఫలాలు దక్కేవి. కానీ 2014లో కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఈ ప్రయోజనం కేవలం ఉత్తరాంధ్రకే పరిమితం అయింది. విద్యా, ఉద్యోగాల్లో ఓబీసీ రిజర్వేషన్ ఇవ్వాలని మిగతా ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని జాతీయ బీసీ కమిషన్ కు అప్పగించింది.. జాతీయ బీసీ కమిషన్ అధ్యయనం తర్వాత ఇప్పుడు తూర్పు కాపులందరినీ ఓబీసీ జాబితాలో చేరుస్తూ సిఫార్సు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నిన్న వెల్లడించారు. జాతీయ బీసీ కమిషన్ కేంద్రానికి ఈ మేరకు సిఫార్సు చేస్తే తూర్పు కాపులకు ఇక ఓబీసీ జాబితాలో చోటు దక్కినట్లేనని ఆయన తెలిపారు. దీంతో ఏపీలో లక్షల సంఖ్యలో ఉన్న తూర్పు కాపులకు ఇది గుడ్ న్యూస్ కాబోతోంది. ఏపీలో ఇప్పటికే జనసేనతో పొత్తులో ఉన్న బీజేపీ తెలంగాణ ఎన్నికల తర్వాత టీడీపీతోనూ పొత్తు పెట్టుకోవచ్చని భావిస్తున్నారు. అలాగే టీడీపీకి ఉత్తరాంధ్రలో ఉన్న తూర్పు కాపుల్లో మంచి పట్టు ఉంది. అలాగే జనసేనకు కాపుల్లో పట్టు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారిని తమవైపు పూర్తిగా తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. అసలే కుల రాజకీయాలు ఎన్నికల్ని శాసించే రాష్ట్రం కావడంతో జాతీయ బీసీ కమిషన్ ద్వారా బీజేపీ ఈ కసరత్తు పూర్తి చేయబోతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో ఉత్తరాంధ్రతో పాటు మిగతా ప్రాంతాల్లోనూ తూర్పు కాపులు కూడా ఈ కూటమికి అండగా నిలిచే అవకాశాలున్నాయి.

# కరెంట్ కష్టాలు పోయినట్టేనా..?

హైదరాబాద్, నవంబర్ 24, :అప్పుడెట్లుండే తెలంగాణ.. ఇప్పుడెట్లుంది తెలంగాణ''.. తెలంగాణలో ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి పదేపదే భారత రాష్ట్ర సమితి చేస్తున్న ప్రచారం ఇది. అన్ని రంగాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని.. విద్యుత్ ఉత్పత్తిలో, విద్యుత్ వాడకంలో దేశంలోనే ప్రథమ స్థానంలో కొనసాగుతోందని భారత రాష్ట్ర సమితి చెప్పుకుంటుంది. కరెంట్ కావాల్నా, కాంగ్రెస్ కావాలా అని కెసిఆర్ పదేపదే అంటున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవని కేటీఆర్ హెచ్చరిస్తున్నారు. నాటి చీకట్లు మళ్ళీ మనం చూడాలా అని హరీష్ రావు భయపెడుతున్నారు. కానీ నిజంగా తెలంగాణ ఆ స్థాయిలో విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని సాధించిందా? గులాబీ పార్టీ చెబుతున్నట్టు విద్యుత్ రంగంలో తిరుగులేని విజయాలను నమోదు చేసిందా? అంటే కాదు అనే సమాధానం వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేసే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అధారిటీ వెలువరించిన నివేదిక లో పలు ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి."తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ విద్యుత్ స్థాపిత సామర్థ్యం 7770 మెగావాట్ల నుంచి 18 వేల మెగావాట్లకు పెరిగింది. ఇది దేశంలోనే రికార్డు" ఇదీ కేసీఆర్ నుంచి గల్లి లీడర్ వరకు చేసే ప్రచారం. వాస్తవంగా



ఇందులో అనేక నిజాలను ప్రభుత్వం దాచిపెట్టింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అధారిటీ దేశంలోని వివిధ రాష్ట్రాల విద్యుత్ స్థాపిత సామర్థ్యాలపై అక్టోబర్ 2023 నివేదికను ఇటీవల ప్రచురించింది. దీని ప్రకారం తెలంగాణలో విద్యుత్ స్థాపిత సామర్థ్యం 31 అక్టోబర్ 2023 నాటికి 18,792 మెగా వాట్లు. అంటే జూన్ 2014 నాటికి తెలంగాణ విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7770 మెగా వాట్లు.. అంటే తొమ్మిదిన్నర సంవత్సరాల లో తెలంగాణ విద్యుత్ స్థాపిత సామర్థ్యం 141% పెరిగింది. ఇదే నివేదికలో మన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ స్థాపిత సామర్థ్యం వివరాలు కూడా ఉన్నాయి.. అక్టోబర్ 31 2023 నాటికి 26,706 మెగావాట్లు. రాష్ట్రం విడిపోయి నాటికి ఏపీ స్థాపిత సామర్థ్యం 8,947 మెగా వాట్లు. అంటే 9 1/2 సంవత్సరాలలో ఏపీ సాధించిన అభివృద్ధి 198%. అంటే ఇది తెలంగాణ వృద్ధి రేటు కంటే చాలా ఎక్కువ. విద్యుత్ ప్రాజెక్టుల స్థాపిత సామర్థ్యం వృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్ అని భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న ప్రచారం మొత్తం అబద్ధమని తేలిపోయింది. ఇక ఇక్కడే స్థాపిత సామర్థ్యం గురించి మనం కొన్ని విషయాలు తెలుసుకోవాలి. ఒక రాష్ట్రానికి అనేక మార్గాలలో విద్యుత్ వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టీఎస్ జెన్కో, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఎన్టిపిసి, ఎన్హెచ్పిసి, ఎన్ పీసీ, ఎన్ఎల్సి లాంటి సంస్థల నుంచి రాష్ట్రానికి వచ్చేవాటా, ప్రైవేటు ప్రాజెక్టుల నుంచి దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా, సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా (ఇవి కూడా 99% ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉంటాయి) విద్యుత్ వస్తుంది.. మంచి వీటి నుంచి వచ్చే విద్యుత్ కూడా సరిపోకపోతే బహిరంగ మార్కెట్ లో ఎక్స్చేంజెస్ ద్వారా ఎప్పటికప్పుడు విద్యుత్ కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది. మొత్తం 18,792 మెగావాట్ల సామర్థ్యంలో తెలంగాణ ప్రభుత్వం 9 1/2 సంవత్సరాలలో మొదలుపెట్టి పూర్తి చేసింది కేవలం 1780 మెగావాట్లు మాత్రమే. అంటే మొత్తం సామర్థ్యంలో 10 శాతం లోపే. అంటే మిగతా విద్యుత్ మొత్తం ఇతర మార్గాలు, గత ప్రభుత్వాలు సింహభాగం కడితే ఇప్పుడు పూర్తి చేసిన వాటి నుంచి వచ్చింది. ఇక ఈ 1,780 మెగావాట్లలో కూడా 1,080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ గోదావరి నది ఒడ్డున కట్టడంతో అది చిన్నపాటి వరదలకే మునిగిపోతుంది. ఏపీలో పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఈ థర్మల్ పవర్ స్టేషన్ నీడ మునగడం ఖాయం. ఇక నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం మొత్తం ఒక విద్యుత్ గ్రిడ్ లాగా మారిపోయింది. దీని ప్రకారం ఒక రాష్ట్రంలో ఎంత స్థాపిత సామర్థ్యం ఉందనే విషయం పెద్ద లెక్కలోకి రాదు. మనదేశంలో ఏ మూల నుంచైనా తక్కువ ధరకు విద్యుత్ కొనే అవకాశం ఉంది. అయితే దురదృష్టవశాత్తూ తెలంగాణ ప్రభుత్వం పూర్తిచేసిన భద్రాద్రి ప్రాజెక్ట్, భవిష్యత్తులో పూర్తయ్యే 4వేల మెగావాట్ల యాదాద్రి ప్రాజెక్టులు దేశంలోనే అత్యంత ఖరీదైన విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు. ఇదంతా చదివిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా మెరుగైనట్టు కనిపిస్తోంది కదూ! మీకు అలాంటి సందేహం రావడంలో ఆశ్చర్యం లేదు. కానీ బహిరంగ మార్కెట్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనడం ద్వారా కొరతను అధిగమిస్తున్నది. తెలంగాణలో మాత్రమే కాదు 2015 తర్వాత దేశం మొత్తంలో విద్యుత్ సరఫరా పరిస్థితి మెరుగైంది. దీనికి కారణం గతంలో దేశవ్యాప్తంగా మొదలుపెట్టిన ప్రాజెక్టులు పూర్తి కావడమే.. కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ బొగ్గు సరఫరా మెరుగవడం వల్లే దేశంలో 20 కి పైగా రాష్ట్రాలలో ప్రస్తుతానికి విద్యుత్ కోతలు లేవు. మిగతా రాష్ట్రాల్లో కూడా విద్యుత్ కోతలు నామమాత్రంగా ఉన్నాయి. బహిరంగ మార్కెట్లో విద్యుత్ ను కొనగలిగే ఆర్థిక స్తోమత ఉండే రాష్ట్రాలకు పెద్దగా ఇబ్బంది ఉండదు. తెలంగాణ రాష్ట్రం స్థోమత లేకపోయినప్పటికీ విద్యుత్ సంస్థల ఆస్తులు పూర్తిగా తాకట్టు పెట్టి విద్యుత్ కొంటోంది.. ప్రభుత్వం రాయితీలు పూర్తిగా చెల్లించకపోవడంతో విద్యుత్ సంస్థలు 52 వేల కోట్ల నష్టాలతో ఆర్థికంగా దివాలా అంచున ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఇన్ని వాస్తవాలు కనిపిస్తున్నప్పటికీ వాటిని మరుగున పెట్టి తెలంగాణ వెలిగిపోతోంది అని ప్రకటనలు చేయడం భారత రాష్ట్ర సమితికే చెల్లింది. కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆఫ్ ఇండియా వెలువరించిన పూర్తి నివేదిక..

## కారు గుర్తుపై ఓటేసి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అండగా మీ మధ్యనే ఉంటా: లింగాల కమల్ రాజ్



మధిర నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో ఇంటింట ప్రచారలో భాగంగా బిఆర్ఎస్ కు ఓటేసి కారు గుర్తుకే ఓటు వేసి నాకు ఒక అవకాశం ఇవ్వండి అండగా మీ మధ్యలో ఉంటూ మధిర అభివృద్ధికి తోడ్పడుదాం కేసీఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి చూద్దాం గులాబీ జెండా మధిర లో ఎగరవేదం ప్రతి ఒక్క ఓటర్ ని కలిసి వినిపించుకుంటూ ఈ సందర్భంగా మాట్లాడుతూకెసిఆర్ పాలన లోనే మధిర పట్టణం అభివృద్ధి జరిగిందిమేము చేసిన అభివృద్ధి చూపించి పేర్కొన్నారు ఓట్లుఅడుగుతున్నాంఎమ్మెల్యేగా భట్టి విక్రమార్క చేసింది ఎంటి మున్సిపాలిటీలో 4వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన లిఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు మాట్లాడుతూకారు గుర్తుపై ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని తద్వారా మీ మధ్యనే అండగా నిలబడి అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. శుక్రవారం నాడు మధిర టౌన్ లోని 4వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే మధిర పట్టణం అభివృద్ధి జరిగిందని మధిర పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు, సహా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు, మధిర పట్టణ సుందరీ కారణ లాంటి ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామన్నారు. మేము చేసినా అభివృద్ధిని చూపించే ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యేగా బట్టి విక్రమార్క చేసింది ఏంటని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# హుజూరాబాద్ లో ట్రైయాంగిల్ ఫైట్





కరీంనగర్, నవంబర్ 24, :తెలంగాణలో కీలకమైన మరో నియోజకవర్గం హుజూరాబాద్. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే, బీజేపీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సొంత నియోజకవర్గం ఇది. ఇక్కడి నుంచి ఈటల రాజేందర్ ఇప్పట ఇరకు ఏడుసార్లు విజయం సాధించారు. ప్రతీసారి తిరుగులేని మెజారిటీ సాధిస్తూ.. హుజూరాబాద్ గడ్డ.. ఈటల అడ్డా అన్నట్లుగా మార్చేశారు. కానీ, మూడు దశాబ్దాల తర్వాత ఇక్కడ ఈటల గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. బీజేపీ తరఫున హుజూరాబాగ్, గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్న ఈటల రాజేందర్ ఈసారి రెండుచోట్ల గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ గ్రౌండ్ రిపోర్ట్ ఇందుకు విరుద్ధంగా ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. స్థానిక ఓటర్లు ఈసారి మార్పు కోరుకుంటున్నారు. మరోవైపు ఈసారి ఇక్కడి నుంచి బరిలో దిగిన కాంగ్రెస్ అభ్యర్థి భారీగా ప్రభుత్వ వ్యతిరే ఓట్లను చీలుస్తారని తెలుస్తోంది. దీంతో ఈసారి ఈటల గెలుపు అంత ఈజీ కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. హుజూరాబాద్లో ఈటల రాజేందర్ను ఓడించేందుకు పాడి కౌశిక్రెడ్డి అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు కాంగ్రెస్ టికెట్పై ఈటలతో తలపడ్డారు. కానీ రెండుసార్లు ఓడిపోయారు. ఈసారి బీఆర్ఎస్ టికెట్పై పోటీ చేస్తున్నారు. ఈసారి ఎలాగైనా ఈటలను ఓడించాలని సర్వశకక్తులు ఒడ్డుతున్నారు. చివరకు తన భార్య, బిడ్డను కూడా ప్రచారంలోకి దించాడు. కౌశిక్రెడ్డి భార్య అయితే ఏకంగా కొంగుచాపి తన భర్తకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అర్థిస్తోంది. ఇక కౌశిక్రెడ్డి 12 ఏళ్ల కూతురు కూడా తండ్రిని గెలిపించాలని ప్రచార సభల్లో ప్రసంగిస్తోంది. మా నాన్నను గెలిపిస్తే హుజూరాబాద్ను హైదరాబాద్లా మారుస్తాడని చెబుతోంది. అదే విధంగా రామక్క పాటకు రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహిస్తోంది. దీంతో ఈసారి కౌశిక్కు సానుభూతి ఓట్లు పడతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ఈసారి కాంగ్రెస్ కూడా బలమైన అభ్యర్థిని హుజూరాబాద్ బరిలో దించింది. ఉప ఎన్నికల్లో బల్మూరి వెంకట్ను ఈటలపూ పోటీ చేయించింది. కానీ డిపాజిట్ కూడా రాలేదు. దీంతో ఈసారి ఒడితెల ప్రణవ్. టీఆర్ఎస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన కెప్టెన్ లక్ష్మీకాంతరావు మనుమడు ప్రణవ్. నియోజకవర్గ పునర్విభజనకు ముందు హుస్నాబాద్, హుజూరాబాద్ కమలాపూర్ నియోజకవర్గంలో ఉండేవి. కమలాపూర్లో కెప్టెన్కు మంచి పట్టు ఉంది. దీంతో ఈసారి కాంగ్రెస్ పార్టీ కెప్టెన్ మనుమడిని హుజూరాబాద్ బరిలో నిలిపింది. దీంతో భారీగా ఓట్లు చీలుస్తాడని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రణవ్ కూడా బీఆర్ఎస్, బీజేపీకి దీటుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. ఒకవైపు కౌశిక్రెడ్డి, మరోవైపు ఒడితెల ప్రణవ్.. ఈసారి హుజూరాబాద్లో ఈటల రాజేందర్కు గట్టి పోటీ ఇస్తున్నారు. మరోవైపు ఈటల ఈసారి హుజూరాబాద్ కంటే.. గజ్వేల్పైనే ఎక్కువ దృష్టిపెట్టారు. ఇక్కడ ఆయన సతీమణి జమునారెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే బీజేపీ అధికారంలోకి వస్తే ఈటల ముఖ్యమంత్రి అవుతాడన్న ప్రచారం హుజూరాబాద్లో విస్తృతంగా జరుగుతోంది. అదొక్కటే ఈటలకు పాజిటివ్. ఇక ప్రణవ్ ఓట్లను చీలుస్తారని భావిస్తుండడంతో అటు బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్రెడ్డి, ఇటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ టెన్షన్ పడుతున్నారు. ప్రణవ్ ఎవరి ఓట్లు చీలుస్తాడో అన్న ఆందోళన రెండు పార్టీల్లో కనిపిస్తోంది.

# బండి, ఈటెల భుజానికి ఎత్తుకున్నారు...



హైదరాబాద్, నవంబర్ 24,:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా వారవే గడువుంది. అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రచారంలోహోరెత్తిస్తున్నాయి. బీజేపీ మాత్రం వెనుకబడింది. దీపావళి తర్వాత ప్రచారం హోరెత్తిస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి ప్రకటించారు. బండి సంజయ్, ఈటల రాజేందర్ మినహా రాష్ట్రానికి చెందిన స్టార్ క్యాంపెయినర్లెవరూ ప్రచారంలో కనిపించడం లేదు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్షాతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రచారానికి తెలంగాణకు వస్తున్నా.. స్థానిక క్యాంపెయినర్లు మాత్రం సొంత నియోజకవర్గాలకే పరిమితమవుతున్నారు. దీంతో అభ్యర్థులు సొంతంగా ప్రచారం చేసుకుంటున్నారు. స్టార్ క్యాంపెయినర్ జాబితాలో ఉన్న బండి సంజయ్, ఈటల రాజేందర్ మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ సొంత నియోజకవర్గాల్లో ప్రచారం చేసుకుంటూనే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ప్రచారం చేస్తున్నారు. టీవీ డిబేట్లలోనూ పాల్గొంటున్నారు. పత్రికలకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. బీఆర్ఎస్లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు, కవిత చేస్తున్న పనులన్నీ బీజేపీలో ఈ ఇద్దరు నేతలే చేస్తున్నారుకేంద్ర మంత్రి కిషన్రెడ్డి తెలంగాణ బీజేపీ సారథి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. దీంతో ఆయన అందరి తరఫున ప్రచారం చేస్తారని నేతలు, అభ్యర్థులు భావించారు. కానీ, ఆయన గ్రేటర్ హైదరాబాద్ దాటి రావడం లేదు. ఈటల రాజేందర్తోపాటు పలువురి అభ్యర్థుల నామినేషన్లకు హాజరైన కిషన్రెడ్డి ప్రచారం మాత్రం గ్రేటర్ హైదరాబాద్ దాటి ఒక్క నియోజకవర్గంలో చేయడం లేదు. బీజేపీ మరో సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు, బీసీమోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ కూడా ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కేవలం హైదరాబాద్లో ఉండి, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టేందుకు ప్రెస్మీట్లు మాత్రవే నిర్వహిస్తూ కాలం గడుపుతున్నారు. ఇక బీజేపీ స్టార్ క్యాంపెయినర్ డీకే.అరుణ. ఆమె కూడా గద్వాల దాటి ప్రచారం చేయడం లేదు. ప్రచారంతో ఊపు తెస్తారని, అభ్యర్థుల ఓటింగ్ పెంచుతారని బీజేపీ అధిష్టానం ఆమెను స్టార్ క్యాంపెయినర్గా ఎంపిక చేసింది. కానీ గద్వాల మినహా ఎక్కడా ప్రచారం చేయడం లేదు. మరో స్టార్ క్యాంపెయిన్ జితేందర్రెడ్డి కూడా తన కొడుకు పోటీ చేస్తున్న నియోజకవర్గానికే పరిమితయ్యారు. తన కొడుకును గెలిపించుకోవడానికే ప్రచారం చేస్తున్నారు. స్టార్ క్యాంపనెయినర్ జాబితాలో ఉన్నా.. కనీసం పొరుగు జిల్లాకు కూడా ప్రచారానికి వెళ్లడం లేదు. ఎంపీ అర్వింద్, కొండా విశ్వేశ్వర్రెడ్డి, రాజాసింగ్, రఘునందన్రావు కూడా స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. కానీ వీరు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల్లో ఒక్కసారి కూడా ప్రచారం చేయలేదు. కేవలం తమ సొంత నియోజకవర్గాల్లో మాత్రవే ప్రచారం చేసుకుంటున్నారు.

## బీజేపీ నాయకులు ఆపతి రామారావు ప్రచారం..



తల్లాడ, నవంబర్ 24 (ప్రజాపాలన న్యూస్): బిజెపి సత్తుపల్లి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు శుక్రవారం తల్లాడ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తల్లాడ, మిట్టపల్లి, నారాయణపురం, ఎన్టీఆర్ నగర్ గ్రామాల్లో తిరిగి కమలం గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆయన ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కలకాల వెంకటరామయ్య, భాస్కర్, మట్ట ప్రసాద్, కృష్ణారావు, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ బాదం కృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరిక



మధిర రూరల్ ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సెల్పీ భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ బాదం కృష్ణారెడ్డి కాంగ్రెస్ చేరికలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి పెరుగుతున్న చేరికల పర్వంమండలం పరిధిలో నిదానపురం గ్రామ సర్పంచ్ బాదం కృష్ణారెడ్డి, చింతకాని మండలం పందిళ్ళపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనుకల బ్రహ్మారెడ్డి, బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు మేకల సత్యనారాయణ, చల్లా వెంకటేశ్వరరావు, దండ్యాల తిరుపతి ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం గౌరవ సిఎల్పీ నేత భట్టి విక్రమార్క సమక్షంలో మధిర క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## మీ ఇంటివాడిగా నన్ను ఆశీర్వదించండి: లింగాల కమల్ రాజ్



మధిర నవంబర్ 24 ప్రజాప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 10వ వార్డు శ్రీనగర్ కాలనీ నందు ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకారు గుర్తుపై ఓటేసి మీ ఇంటి వాడిగా నన్ను ఆశీర్వదించండి. ఎమ్మెల్యేగా ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వండిలికాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్ ఎందుకు ఇవ్వడం లేదులిరైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలిలివంద పడకల హాస్పిటల్ నిర్మాణం, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, ఇండోర్ స్టేడియం, పార్కుల ఏర్పాటు, మధిర పట్టణ సుందరీకరణ లాంటి కోట్లాది రూపాయల అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకున్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. కెసిఆర్ ప్రకటించిన 30 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# బాలయ్య నెక్స్ట్ లో "యానిమల్" విలన్?



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన గత మూడు సినిమాలు కూడా వరుస విజయాలు సాధించడంతో ఇక నెక్స్ట్ మళ్ళీ మరో హ్యాట్రిక్ తాను అందుకోవాలని బాలయ్య ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరి అలా ఇపుడు మెగా మాస్ డైరెక్టర్ అయినటువంటి బాబీ కొల్లి తో బాలయ్య మరో సెన్సేషనల్ యాక్షన్ డ్రామా ఇప్పుడు చేస్తున్నారు. తన కెరీర్ లో ఇది 109వ సినిమా కాగా దీని పట్ల కూడా గట్టి అంచనాలు నెలకొన్నాయి.ఇక ఈ సినిమాపై ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. దీనితో లేటెస్ట్ గా బాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తున్న సినిమా "యానిమల్" సినిమా విలన్ ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ అయితే బాలయ్య నెక్స్ట్ లో విలన్ గా కనిపిస్తాడు అని రూమర్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో కానీ నిజం అయితే మాత్రం యాక్షన్ మరో లెవెల్లో ఉంటుంది అని చెప్పాలి.

# విజయ్ లవ్ రష్మిక... బాలయ్య చాలా ట్రై చేశాడు



నందమూరి బాలకృష్ణ టాక్ షో అన్ స్టాపబుల్ తాజా ఎపిసోడ్ లో యానిమల్ చిత్ర యూనిట్ సభ్యులు రణబీర్ కపూర్, రష్మిక మందన్న, సందీప్ వంగలు పాల్గొన్నారు. ఈ ముగ్గురితో పాటు ఫోన్ లైన్ ద్వారా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా అందుబాటులోకి వచ్చాడు. ప్రోమో విడుదల అయిన సమయంలో విజయ్, రష్మిక లవ్ స్టోరీకి క్లారిటీ వస్తుందా అని అంతా అనుకున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గీత గోవిందం సమయం నుంచి కూడా ప్రేమలో ఉన్నారు అంటూ ప్రచారం జరుగుతోంది.ఆ మధ్య కొన్ని సాక్ష్యాలు కూడా మీడియాలో ప్రత్యక్ష్యం అయ్యాయి. అయినా కూడా ఇప్పటి వరకు ఇద్దరు కూడా తాము స్నేహితులం అంటూ చెబుతున్నారు. వారి నోటి నుంచి క్లారిటీ కోసం ప్రతి ఒక్కరు వెయిట్ చేస్తున్నారు.యానిమల్ సినిమా ప్రమోషన్ కోసం అన్ స్టాబుల్ షో కి వచ్చిన రష్మిక మందన్న తో విజయ్ దేవరకొండ గురించి చెప్పిందుకు బాలయ్య చాలానే ట్రై చేశాడు. కానీ అటు విజయ్ కానీ, ఇటు రష్మిక మందన్న కానీ తమ ప్రేమ విషయాన్ని బాలయ్య ముందు ఒప్పేసుకోలేదు. చాలా తెలివిగా సమాధానం దాటవేశారు. బాలయ్య లవ్స్ రష్మిక.. మరి నువ్వు ఎవరిని లవ్ చేస్తున్నావు అంటూ బాలకృష్ణ చాలా తెలివిగా విజయ్ దేవరకొండ ను ప్రశ్నించాడు.ఆ ప్రశ్నకు మరింత తెలివిగా విజయ్ దేవరకొండ సమాధానం ఇస్తూ తానుసందీప్ ను ప్రేమిస్తున్నాను అన్నట్లుగా సమాధానం ఇచ్చాడు. ఇక రష్మిక కూడా విజయ్ దేవరకొండ టాపిక్ వచ్చినప్పుడు సిగ్గు పడిందే తప్ప క్లారిటీ సమాధానం ఇవ్వలేదు.మొత్తానికి విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య ఉన్నది స్నేహం కాదు ప్రేమ అని బాలయ్య చెప్పించేందుకు చాలానే కష్టపడ్డాడు కానీ వారు మాత్రం అస్సలు నోరు జారలేదు, అస్సలు క్లారిటీ ఇవ్వలేదు. దాంతో వారిద్దరూ ప్రేమలో ఉన్నారని నమ్ముతున్న వారు క్లారిటీ కోసం మరికొంత కాలం వెయిట్ చేస్తామని అంటున్నారు. ఇంతకు వారిద్దరూ ప్రేమలో ఉన్నారా లేదాఅనేది చాలా మందికి అర్థం కాక జుట్టు పీక్కుంటున్నారు.క్రేజ్ కోసం ఇలాంటి ప్రచారాలు కొందరు కావాలని చేయించుకుంటూ ఉంటారు. కానీ ఆ ప్రచారం వీరికి అవసరం లేదు. కనుక కచ్చితంగా ఇద్దరి మధ్య ఏదో ఉండే ఉంటుందిఅంటూ కొందరు మాట్లాడుకుంటునారు.


# డబుల్ ఇస్మార్ట్ కోసం "మణిశర్మ"



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రధాన పాత్రలో, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ డబుల్ ఇస్మార్ట్. ఈ చిత్రం ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్ గా తెరకెక్కుతోంది. ఈ చిత్రం మార్చ్ 8, 2024 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం కి సంబందించిన మరొక ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను మేకర్స్ తాజాగా వెల్లడించారు.ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు. ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో తెలిపారు. సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పూరి జగన్నాథ్, మణిశర్మ కాంబినేషన్ లో వచ్చిన చిత్రాలు మ్యూజికల్ గా ఎంతో పేరు తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే.


# వీడియో హాట్ బ్యూటీ కొత్త టాలెంట్ చూశారా!

2015 లో లోఫర్ సినిమా తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటాని. మొదటి సినిమా తో తెలుగు లో మెప్పించలేక పోయిన ఈ అమ్మడిని బాలీవుడ్ ప్రేక్షకులు ఆధరించారు. ఈ అమ్మడికి అక్కడ బాగానే ఆదరణ లభించింది. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తూ కెరీర్ లో దూసుకు పోతున్న విషయం అందరికీ తెల్సిందే. ఒక వైపు సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు మరో వైపు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటో షూట్స్ షేర్ చేస్తూ తన అభిమానులకు కన్నుల విందు చేస్తుంది. తాజాగా తనలోని మరో యాంగిల్ ను ఈ అమ్మడు ప్రేక్షకుల ముందు ఆవిష్కరించింది. తాజాగా ఈ అమ్మడు ఒక మ్యూజిక్ ఆల్బం కి దర్శకత్వం వహించింది. ఆ మ్యూజిక్ ఆల్బం విడుదల అయింది. బాలయ్య ఫ్యాన్స్ కి ఓటీటీ డబుల్ ధమాకా గతంలో కూడా రెండు మ్యూజిక్ ఆల్బమ్ లో నటించిన ఈ అమ్మడు తాజాగా తన మూడో మ్యూజిక్ ఆల్బం అయిన క్యూన్ కర్ ఫికర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మ్యూజిక్ ఆల్బం లో దిశా పటాని కనిపించడం తో పాటు తానే స్వయంగా దర్శకత్వం వహించింది. ఈ మ్యూజిక్ ఆల్బం ను తానే స్వయంగా రూపొందించడంతో అందరి దృష్టిని ఆకర్షించింది.




సోషల్ మీడియాలో హాట్ ఫోటోలు షేర్ చేయడం తో పాటు ఏడాదికి నాలుగు అయిదు సినిమాలు చేస్తూ ఉండే ఈ అమ్మడు ఇప్పుడు ఇలా మ్యూజిక్ ఆల్బం దర్శకురాలిగా మారడంతో ముందు ముందు మరెన్ని కలలు ఈమె నుంచి చూడాల్సి వస్తుందో అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిశా మ్యూజిక్ ఆల్బం కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కుతుందట.

# అన్నయ్య పెళ్లిలో చెల్లి చీరందంలో!



మెగా డాటర్ నిహారిక కొణిదెల మళ్లీ టాలీవుడ్ లో యాక్టివ్ అయిన సంగతి తెలిసిందే. కంబ్యాక్ ని ఇంకా సీరియస్ గా ప్రారంభించలేదుగానీ..ప్రణాళిక అలాగే కనిపిస్తుంది. మునుపటిలా కాకుండా ఈసారి తనదైన బ్రాండ్ వేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. వ్యక్తిగత జీవితంలో ఎదురైన కొన్ని రకాల అనుభవాల నేపథ్యంలో మరింత బలంగా మారాలని సీరియస్ గానే ఉన్నారు.మరోవైపు అక్క సుస్మిత కొణిదెల కూడా డైరెక్టర్ అవుతున్నారు? అనే ప్రచారం సాగుతోన్న నేపథ్యంలో చెల్లెలు కూడా క్రియేటివ్ గా ఎందుకు వెళ్ల కూడదు అన్న ఆలోచన సైతం నిహారికకు తట్టినట్లు గుస గుస వినిపిస్తుంది. మరి ప్రిన్సెస్ ని సెకెండ్ ఇన్నింగ్స్ ని ఎంత గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నారు? అన్నది తెలియాలి. ఇక సోషల్ మీడియాలో నిహారిక యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అవసరాన్ని డిజైనర్ దుస్తుల్లో... ట్రెడిషనల్ దుస్తుల్లో కనిపిస్తుంటారు. తాజాగా నిహారిక చీరలో ఒదిగిపోయిన బ్యూటీని మరోసారి పరిచయం చేసారు. ఇదిగో ఇక్కడిలా క్రీమ్ కలర్ సారీ..మ్యాచింగ్ బ్లౌజ్ ధరించి అందమంతా నాకే సొంతం అనిపిస్తున్నారు. నిహారిక అలకంరణ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. నడుముకి వడ్డానం.. నుదిటిన పాపిడి బొట్టు.. మెడలో డిజైనర్ గొలుసు.. చెవులీలు ప్రతీది నిహారికని అందంగా తీర్చిదిద్దాయి. ఇక చేతికి వేసుకున్న మ్యాచింగ్ గాజులు మరింత బ్యూటీని తీసుకొచ్చాయి.ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. మరి ఈ ఫోటో నిహారిక ఎప్పుడు దిగారు? అంటే అన్నయ్య వరుణ్ తేజ్ పెళ్లిలో అని రివీల్ చేసారు. వరుణ్ పెళ్లి మధ్యలో ఫోటో గ్రాఫర్ ఖాళీగా రిలాక్స్ అవుతుంటే? అతన్ని పక్కకు తీసుకొచ్చి ఇలా తనకి నచ్చిన భంగిమలో ఫోజులిచ్చినట్లు తెలిపారు.

# ప్రభాస్ మూవీ లో చిన్న రోల్ వచ్చినా నటిస్తా రన్బీర్ కపూర్!



బాలీవుడ్ స్టార్ హీరో రన్బీర్ కపూర్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం లో తెరకెక్కిన యానిమల్ మూవీ డిసెంబర్ 1, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ లో భాగం గా మేకర్స్ టాలీవుడ్ ప్రముఖ షో అయిన అన్ స్టాపబుల్ కార్యక్రమం కి విచ్చేసిన సంగతి అందరికీ తెలిసిందే. టీమ్ సినిమాకి సంబందించిన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.అయితే రన్బీర్ కపూర్ మరొక ఇంట్రెస్టింగ్ న్యూస్ ను షేర్ చేశారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తదుపరి రెబల్ స్టార్ ప్రభాస్ తో స్పిరిట్ చిత్రాన్ని చేయనున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో ఏదైనా చిన్న రోల్ నాకోసం ఉన్నా, చేస్తా అంటూ చెప్పుకొచ్చారు. ఈ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. యానిమల్ మూవీ లో బాబీ డియోల్, అనిల్ కపూర్, పృథ్వీ రాజ్ లు కీలక పాత్రల్లో నటిస్తుండగా, రష్మీక మందన్న హీరోయిన్ గా నటిస్తుంది.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989